విలేకరులు కావలెను
తెలంగాణ వాణి
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
9703247143



TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

తెలంగాణ వాణి TV
THE VOICE OF TELANGANA
ఎడిటర్ జెరిపోతుల సంపత్
9912758107

సంపుటి: 16 | సంచిక : 107 | శుక్రవారం 14. 8. 2026 | ఎడిటర్: జెరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00


## షార్ట్‌కట్ల వెంట పరుగెడితే నష్టమే!



- అర్థవంతమైన మార్గంలోనే ముందుకు సాగాలి
- రీల్స్, ఇన్‌ఫ్లుయెన్సర్ల ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి
- అభిమానించే వ్యక్తుల ఆత్మకథలు చదవండి
- జెన్‌జీకి ప్రధాని సూచన
- కోవింద్ ఆత్మకథ ఆవిష్కరణ

## నీట్‌పై చర్చకు సిద్ధం

- ఎంత సమయం కావాలన్నా కేటాయించండి
- సభలోనే ఉండి విపక్షాల ప్రశ్నలకు సమాధానమిస్తా
- లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు అమిత్ షా



## నోట్ల కట్టల కేసులో మాజీ జడ్జి దోషి!

- యశ్వంత్ వర్మపై అభియోగాలు నిజమేనని నిర్ధారణ
- పార్లమెంటరీ విచారణలో సంచలన విషయాలు
- భారీ నగదు ఎక్కడిదో చెప్పలేకపోయిన వర్మ



# ఎస్ఐఆర్ పేరుతో కుట్రలు చేస్తున్నారు

## ఒక్కొక్కరు ఒక్కో రేవంత్ రెడ్డిలా మారండి..

- బెంగాల్ తరువాత తెలంగాణే మా టార్గెట్ అని కొందరు అంటున్నారు
- రాష్ట్రంలో 70 లక్షల ఓట్లు తొలగిస్తున్నారని వార్తలు వస్తున్నాయి.
- అర్హులైన వాళ్ల ఓట్లు పోకుండా చూడాలని ఓట్లు తొలగించిన వారి కుట్రలు
- కొమురం భీమ్ ఆదివాసీ భవన్ లో జరిగిన మైనారిటీస్ ఎక్సలెన్స్ సమ్మిట్
- ప్రతి పోలీంగ్ బూత్‌లో ఉన్న ప్రతి ఒక్కరు ఒక్కో రేవంత్ రెడ్డిలా మారి రాబోయే పది రోజులు పని చేయాలి
- గుజరాత్ నుంచి వస్తున్న వారిని అడ్డుకునేందుకు, ఈ రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు నడుము బిగించాలి
- ఓటర్ల పేర్లు రాయడంలో ఎలాంటి తప్పులు జరగవద్దు
- బీఎల్ఓ పని ఎలా ఉన్నా మీరంతా బీఎల్ఏగా మారి అర్హులైన వాళ్ల ఓట్లు పోకుండా చూడాలి
- కాంగ్రెస్ ఉన్నంత కాలం దేశంలో సెక్యులర్ వర్గాలకు మనుగడ ఉంటుంది



**హైదరాబాద్ తెలంగాణ వాణి)**
ఎస్ఐఆర్ పేరుతో కుట్రలు చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బెంగాల్ తరువాత తెలంగాణే మా టార్గెట్ అని కొందరు అంటున్నారని, రాష్ట్రంలో 70 లక్షల ఓట్లు తొలగిస్తున్నారని వార్తలు వస్తున్నాయన్నారు. అర్హులైన వాళ్ల ఓట్లు పోకుండా చూడాలని ఓట్లు తొలగించిన వారి కుట్రలు ఫలించకూడదన్నారు. ఇవాళ హైదరాబాద్ లోని కొమురం భీమ్ ఆదివాసీ భవన్ లో జరిగిన మైనారిటీస్ ఎక్సలెన్స్ సమ్మిట్‌లో పాల్గొని మాట్లాడారు. ప్రతి పోలీంగ్ బూత్‌లో ఉన్న ప్రతి ఒక్కరు ఒక్కో రేవంత్ రెడ్డిలా మారి రాబోయే పది రోజులు పని చేయాలన్నారు.గుజరాత్ నుంచి వస్తున్న వారిని అడ్డుకునేం దుకు, ఈ రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు నడుము బిగించాలని పిలుపునిచ్చారు. ఓటర్ల పేర్లు రాయడంలో ఎలాంటి తప్పులు జరగవద్దని, చిన్న చిన్న తప్పులతో ఓట్లు పోయే పరిస్థితి రాకూడదన్నారు.

# కాంగ్రెస్‌తో సంబంధం లేనివారికి ప్రభుత్వంలో కీలక పదవులు

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి
- తాను ప్రతిపక్షంలో ఉన్నా.. అధికారంలో ఉన్నా ప్రజల పక్షాన నిలబడతాను
- రవీంద్రభారతిలో కళాకారుడు ఏపూరి సోమన్న 25 ఏళ్ల పాటల ప్రస్థానంపై రూపొందించిన పుస్తక ఆవిష్కరణ
- గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తొలిసారిగా గళం విప్పింది నేనే.
- అందుకే అప్పటి సీఎం కేసీఆర్ లక్ష్యంగా చేసుకున్నారు.
- మునుగోడులో నన్ను ఓడించేందుకు 100 మంది ఎమ్మెల్యేలను రంగంలోకి దించారు.
- ఏపూరి సోమన్న లాంటి కళాకారులకు అండగా ఉంటా.
- నేను గెలిపించిన ఓ ఎమ్మెల్యే కులం కార్డు అడ్డుపెట్టుకుని అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారు.
- రాజకీయాలను మార్చే శక్తి నాకుంది..
- నిజాయతీ కలిగిన వారు నా వెంట నిలిస్తే తమిళనాడు తరహాలో రాజకీయ మార్పు తీసుకురాగలం"

## రైతు బీమా ఎత్తేయడం దారుణం: మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

రైతు బీమా ఎత్తేయడం దారుణమని.. కేసీఆర్ మీద కక్షతో రైతులకు అన్యాయం చేస్తారా అని మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఒక ప్రకటనలో ప్రశ్నించారు. రైతుబీమా ప్రీమియం గడువు ఈనెల 15తో ముగుస్తున్నా.. ఈ ప్రభుత్వం దానిని కొనసాగించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. రైతుబీమా పథకం ద్వారా లక్ష 21,099 మంది రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరిందని.. ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున రూ.5909.85 కోట్ల పరిహారం అందిందని పేర్కొన్నారు. ఇంటింటికీ ఇందిరమ్మ బీమా పేరుతో రైతు బీమాను ఎత్తేస్తున్నారని.. దానిని ప్రతి ఇంట్లో ఒకరికి మాత్రమే పరిమితం చేస్తున్నారని ఆరోపించారు. జూన్ 2 నుండి పథకం అమలు అని ప్రకటించి, కోట్ల రూపాయలు ప్రకటనలు ఇచ్చారని.. ఇంతవరకు మార్గదర్శకాలు కూడా జారీ చేయలేదని పేర్కొన్నారు. ఆరు గ్యారంటీలు అని అరచేతిలో స్వర్గం చూపించి ఉన్న పథకాలను తొలగించారని పేర్కొన్నారు. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ ఎత్తేశారని.. ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యంతో కళ్యాణలక్ష్మికి కోర్టు బ్రేకులు వేసిందని తెలిపారు. అలాగే.. ఇప్పుడు రైతు బీమాను సైతం నిలిపేస్తున్నదని.. రైతు భరోసా ఇస్తారో ఇవ్వరో తెలియదని పేర్కొన్నారు. సాగునీళ్లు ఇవ్వరు.. యూరియా ఇవ్వరు.. పంటలు కొనుగోలు చేయరు.. బోనస్ ఇవ్వరు.. ఇలా అన్నింటినీ ఎగవేస్తూ కాలం వెల్లదీస్తున్నారని తెలిపారు.

# మోదీ నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు..
# చాణక్యుడు అమిత్ షా పారిపోయారు

## లోక్‌సభ ప్రతి పక్షనేత రాహుల్‌గాంధీ

- ఢిల్లీ జంతర్ మంతర్ లో విద్యార్థులపై లాఠీచార్జ్ పై సమాధానం చెప్పాలి
- ప్రధాని మోదీ, అమిత్ షాలు తప్పించుకు తిరుగుతున్నారు
- 20 రోజులుగా పార్లమెంట్ కు రాకుండా దాక్కున్నారు..
- యువత ఉద్యమాలతో ప్రధాని మోదీ భయపడ్డారు.
- రాజకీయ చాణక్యుడిని అని చెప్పుకుంటున్న అమిత్ షా పారిపోయారు
- దేశంలో రాజ్యాంగ సంస్థలను ఆర్ ఎస్ ఎస్ ఆక్రమించిందన్నారు.
- దేశంలో ఆర్ ఎస్ ఎస్ అనేది ఓ బిజినెస్ సంస్థగా, అదానీ ఆస్తిగా మారిపోయింది



## యూనిటీ మాల్ సంగతి సరే కేటీఆర్..
## నీ హయాంలో జరిగి గోల్‌మాల్ సంగతేంటి?

- మేదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు
- కాళేశ్వరం ప్రాజెక్టుపై పూర్తిస్థాయి సీబీఐ విచారణ
- కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీల బంధాన్ని ఎవరూ విడదీం
- ఏక్తా యూనిటీ మాల్?పై కేటీఆర్ చేస్తున్న ఆరోపణలను స్వాగతిస్తున్నాం
- ఇందులో తప్పు చేసిన వారికి తప్పకుండా శిక్ష పడాలి



## సుప్రీంకోర్టులో సేవలు మరింత వేగవంతం

- రెండు కోర్టు హాళ్లను ప్రారంభించిన సీజేఐ
- సుప్రీంకోర్టులో పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గించేందుకు, న్యాయ విచారణ
- న్యాయమూర్తుల సంఖ్యను 37కి పెంచుతూ ఇటీవల పార్లమెంటు చట్ట సవరణ
- పార్లమెంటులో ఉభయ సభలు ఆమోదించిన ఈ బిల్లుకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర



## ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో సుప్రీంకోర్టుకు రాహుల్ గాంధీ



తన ఆస్తుల వ్యవహారంలో అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌తో పాటు హైకోర్టులోని కేసును కూడా వేరే చోటికి బదిలీ చేయాలని కోరుతూ ఆయన మరొక ట్రాన్స్‌ఫర్ పిటిషన్‌ను దాఖలు చేశారు. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఎదుట ఆగస్టు 17న ఈ పిటిషన్ విచారణకు రానుంది. బీజేపీ కార్యకర్త ఎస్. విఘ్నేష్ శిశిర్ దాఖలు చేసిన పిటిషన్ ఆధారంగా రాహుల్ గాంధీ, ఆయన కుటుంబ సభ్యుల ఆస్తులపై దర్యాప్తు పురోగతిని వివరిస్తూ కొత్త అఫిడవిట్ దాఖలు చేయాలని మే నెలలో అలహాబాద్ హైకోర్టు సిబిఐ, ఈడీలకు ఆదేశాలు జారీ చేసింది. అయితే గత నెల జులై 20న ఇచ్చిన ఉత్తర్వుల్లో సిబిఐ దాఖలు చేసిన అఫిడవిట్‌పై జస్టిస్ రాజేష్ సింగ్ చౌహాన్, జస్టిస్ బ్రిజ్ రాజ్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.



## ఖేలో ఇండియా క్రీడలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తాం

రాష్ట్ర ప్రభుత్వం నూతన క్రీడా విధానాన్ని తీసుకొచ్చి, విప్లవాత్మక నిర్ణయాలతో రాష్ట్రంలో క్రీడారంగాన్ని ముందుకు తీసుకెళ్తోందని రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులకు ప్రాధాన్యం కల్పిస్తున్నామని తెలిపారు. అందరి సహకారంతో ఖేలో ఇండియా క్రీడలను విజయవంతంగా నిర్వహించి తెలంగాణ ప్రతిష్ఠను మరింత పెంచుతామని పేర్కొన్నారు. గురువారం కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయను, మంత్రి వాకిటి శ్రీహరి న్యూఢిల్లీలో కలిశారు.

## పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగింపు..

- సభలో అసలు చర్చలే జరగకూడదు అనేలా ప్రతిపక్షాలు ప్రవర్తించాయి
- వారి అడ్డంకుల వల్లే సభ సమయం వృథా అయింది
- పార్లమెంట్ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు మండిపాటు
- ప్రజాస్వామ్యంలో ఎక్కడైనా ప్రతిపక్షాలు చర్చకు డిమాండ్ చేయాలని ప్రతిపక్షాలు చర్చకు పట్టుబడ్డాలి
- లోక్ సభలో 19, రాజ్యసభలో 39 శాతం మాత్రమే చర్చ
- 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) బిల్లు' పై మాత్రమే లోక్‌సభలో పూర్తిస్థాయి చర్చ





## ఉచిత కుట్టుమిషన్లకు 15 నుంచి దరఖాస్తులు

- బీసీ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి స్వయం ఉపాధి
- బీసీ సంక్షేమ శాఖ పొన్నం ప్రభాకర్
- ప్రజాపాలనలో బీసీ మహిళల స్వయం ఉపాధి, ఆర్థిక సాధికారతకు పెద్దపీట
- బీసీ మహిళలకు 100 శాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టుమిషన్లు అందిస్తాం
- నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 1,000 చొప్పున మొత్తం 1,19,000 కుట్టు మిషన్లను పంపిణీ
- ఒక్కో దాని విలువ రూ.12,000 కాగా, లబ్ధిదారులపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా 100 శాతం సబ్సిడీ

## పిఆర్సి తక్షణమే ప్రకటించి అమలు చేయాలి

### -తహసిల్దార్ కు వినతి పత్రం



**ధర్మారం,ఆగస్టు 13(తెలంగాణ వాణి ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్రంలో కొత్త పిఆర్సి తక్షణమే ప్రకటించి అమలు చేయాలని కోరుతూ గురువారం యు ఎస్ పి ఎస్ నాయకుడు ప్రిన్సిపల్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో తహశీల్దార్ దురిశెట్టి శ్రీనివాస్ కు వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 51 శాతం ఫిట్మెంట్ తో పిఆర్సి ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న డీఏలు, రిటైర్డ్ ఉద్యోగుల బిల్లులు వెంటనే విడుదల చేయాలని వినతి పత్రం ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్త పిఆర్సి ని వెంటనే ప్రకటించి అమలు చేయాలి. పెండింగ్లో ఉన్న కరువు భత్యం బకాయిలు వెంటనే విడుదల చేయాలి. సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలి. రిటైర్డ్ ఉద్యోగులకుఆర్థిక ప్రయోజనాలు, బిల్లులు క్లియర్ చేయాలి, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన రాజస్థాన్ చతిస్గడ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టారని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్స్ కి వెంటనే అమలు చేసి ఎంప్లాయిస్ హెల్త్ స్కీం విధివిధానాలు వెంటనే రూపొందించి హెల్త్ కార్డులు విడుదల చేయాలని వినతిపత్రంలో కోరినట్లు మల్లారెడ్డి తెలిపారు. సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు పెండింగ్ బకాయిలు పూర్తిగా చెల్లించే వరకు నెలకు 2000 కోట్లు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే కనకయ్య, ఏవి శేషగిరిరావు, ఈ శ్రీనివాస్, డి సుభాషిని, మహమూధకవుతన్ పాల్గొన్నరు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి లక్ష్యం

**వీణవంక, ఆగస్టు 13,(తెలంగాణ వాణి ప్రతినిధి) :**



ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమమే ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి రాజకీయాల ప్రధాన అజెండా అని వీణవంక మండల( బి ఆర్ ఎస్ ) సీనియర్ నాయకులు కామిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.వీణవంకలో ఆయన మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నా, లేకపోయినా ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలపై స్పందిస్తున్న నాయకుడు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, సాగునీరు, విద్యుత్, వైద్య సేవలు, రైతుల సమస్యలు, యువత ఉపాధి, హుజూరాబాద్ డంపింగ్ యార్డ్ తదితర అంశాలపై నిరంతరం పోరాటం చేస్తున్నారని తెలిపారు.

అదేవిధంగా కాంగ్రెస్ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వడితల ప్రణవ్ ప్రజా సమస్యలను పక్కనపెట్టి కేవలం ప్రెస్మీట్లు, సోషల్ మీడియా ప్రచారానికే పరిమితమవుతున్నారని విమర్శించారు. ప్రజల మధ్య ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన సమయంలో రాజకీయ విమర్శలకే ప్రాధాన్యం ఇవ్వడం సరికాదన్నారు.గత( బి ఆర్ ఎస్ )ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రస్తుత ప్రభుత్వం తమ ఘనతగా చెప్పుకోవడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. వాస్తవాలను ప్రజలు తెలుసుకున్నారని, అసత్య ప్రచారాలతో ప్రజల విశ్వాసాన్ని పొందలేరని అన్నారు.డంపింగ్ యార్డ్, రైతుల సమస్యలు, ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితి, తాగునీటి సమస్య, ధాన్యం కొనుగోళ్లు, మున్సిపల్ సమస్యలపై వడితల ప్రణవ్ తన వైఖరిని ప్రజలకు స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై ప్రత్యక్షంగా పోరాటం చేయకుండా కేవలం ప్రచారానికే పరిమితమైతే ప్రజలే తగిన సమయంలో సమాధానం చెబుతారని వ్యాఖ్యానించారు."హుజూరాబాద్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం, ముఖ్యంగా డంపింగ్ యార్డ్ రద్దు కోసం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేస్తున్న కృషికి ప్రజల నుంచి మద్దతు లభిస్తోందని కామిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజల విశ్వాసమే ఆయన నాయకత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు.

## ప్రజలను పట్టించుకోకుండా ముగ్గురి సేవలో ఎమ్మెల్యే

### హుజురాబాద్‌లో గెలిచి హైదరాబాద్‌లో పనిచేస్తున్నారని ఆరోపణ

**జమ్మికుంట, ఆగస్టు 13,(తెలంగాణ వాణి ప్రతినిధి):**

హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు గెలిపించిన ఎమ్మెల్యే ప్రజా సమస్యలను పట్టించుకోకుండా, గత మూడేళ్లుగా కేవలం ముగ్గురు వ్యక్తులకు సేవ చేస్తూ తన బాధ్యతలను విస్మరిస్తున్నారని జమ్మికుంట యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్ ఆరోపించారు.ప్రజలు ఓట్లతో గెలిపించిన ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండాల్సింది పోయి హైదరాబాద్‌లోనే ఎక్కువ సమయం గడుపుతున్నారని ఆయన విమర్శించారు. ఎమ్మెల్యేగా తన బాధ్యతలను నిర్వర్తించాల్సిన వ్యక్తి ఒక గన్‌మెన్‌గా, ఒక పీఏగా, ఒక డ్రైవర్‌గా వ్యవహరిస్తున్నారంటూ శ్రీకాంత్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ప్రజా సమస్యలు, నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు అందుబాటులో ఉండటం వంటి అంశాలను పక్కనపెట్టి సోషల్ మీడియాలో రీల్స్‌కే ప్రాధాన్యత ఇస్తూ 'రీల్ స్టార్'గా మారారని ఆయన ఎద్దేవా చేశారు. వాస్తవ పరిస్థితులను పట్టించుకోకుండా పార్టీ పెద్దల మెప్పు కోసం పనిచేస్తున్నారనే భావన ప్రజల్లో నెలకొందని అన్నారు."గెలిపించిన ప్రజల కోసం పనిచేయాల్సిన ఎమ్మెల్యే ఎవరి కోసం పనిచేస్తున్నారు? ప్రజలకు అందుబాటులో లేకుండా హైదరాబాద్‌లో ఉండటం వెనుక కారణమేంటి?" అని శ్రీకాంత్ ప్రశ్నించారు. నియోజకవర్గ ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ఎమ్మెల్యే ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజలే తనకు ప్రథమ ప్రాధాన్యత అనే విషయాన్ని గుర్తించాలని బుడిగె శ్రీకాంత్ డిమాండ్ చేశారు.

## కౌశిక్ రెడ్డిపై వ్యక్తిగత విమర్శలు తగవు

### కమలాపూర్ సభను రాజకీయ విమర్శలకు వేదికగా మార్చడం సరికాదు

**జమ్మికుంట, ఆగస్టు 13, (తెలంగాణ వాణి ప్రతినిధి):**

కమలాపూర్‌లో నిర్వహించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని రాజకీయ విమర్శలకు వేదికగా మార్చి హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ దిలీప్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ జావేద్ అన్నారు. ఈ మేరకు వారు సంయుక్త ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.కమలాపూర్ సభలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందనే వాస్తవాన్ని మాత్రమే ప్రస్తావించారని వారు తెలిపారు. అలాగే కమలాపూర్‌ను ఉప్పల్ మండలంగా ప్రకటించాలనే ప్రజల డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని పేర్కొన్నారు. ఈ అంశాలను వక్రీకరించి వ్యక్తిగత విమర్శలకు దిగడం సరైన రాజకీయ సంస్కృతి కాదని స్పష్టం చేశారు."నువ్వు ఖమ్మం రెడ్డి అయితే... మేం కరీంనగర్ కౌశిక్ రెడ్డి మనుషులం" అని వారు పేర్కొంటూ, తమ నాయకుడిపై వ్యక్తిగత విమర్శలను సహించబోమని అన్నారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్నారని, రైతులు, యువత, మహిళలు, దళితులు, బీసీలు, సాగునీరు, అభివృద్ధి, నిధులు, విద్య, వైద్యం తదితర అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజల గొంతుకగా వ్యవహరిస్తున్నారని కొనియాడారు.

రాజకీయంగా ఎదుర్కోలేక కొందరు కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలు, వ్యక్తిగత ఆరోపణలు, సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం చేస్తున్నారని వారు విమర్శించారు. ప్రజా ప్రతినిధులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకుని ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా చర్చించాలని సూచించారు.ప్రజల మద్దతుతో పనిచేస్తున్న నాయకులను వ్యక్తిగతంగా కించపరిచే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని, ప్రజాస్వామ్యంలో అంతిమ తీర్పు ప్రజలదేనని వారు అన్నారు. రాజకీయాల్లో పరస్పర గౌరవం, హుందాతనం పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు.ప్రజా నాయకులపై అవమానకర వ్యాఖ్యలు, నిరాధార ఆరోపణలు కొనసాగితే బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రజాస్వామ్యబద్ధంగా గట్టిగా స్పందిస్తాయని హెచ్చరించారు. రాజకీయ విభేదాలను ప్రజా సమస్యల పరిష్కారానికే పరిమితం చేయాలని, వ్యక్తిగత దూషణలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలకు దూరంగా ఉండాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు.రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల మదిలో ఇప్పటికీ ఉన్నాయని వారు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ఫలితాలను ప్రజలు గుర్తిస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందనే విశ్వాసాన్ని వారు వ్యక్తం చేశారు.రాజకీయ విమర్శలు విధానాలు, ప్రజా సమస్యల చుట్టూ ఉండాలి తప్ప వ్యక్తిగత దూషణలకు దారితీయకూడదని వారు మరోసారి స్పష్టం చేశారు.

## "టైగర్ ఔట్ సైడ్ ది రిజర్వ్"టైగర్ కన్జర్వేషన్‌లో మరో పైలట్ ప్రాజెక్ట్ ?



పులుల సంరక్షణ తోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమౌతుందనే పర్యావరణ వేత్తల అభిప్రాయాన్ని గౌరవిస్తూ మన దేశం లో పులుల సంరక్షణ కోసం ప్రభుత్వాలు త్రికరణ శుద్ధిగా కృషి చేస్తుండడం అభినందనీయం. స్వతంత్ర భారతం లో తొలి ఇరవై ఐదు సంవత్సరాల కాలం లో దేశం లో పులుల సంఖ్య గణనీయం గా తగ్గి పులి సంతతి దేశం లో అంతర్ధాన మౌతుందేమోననే భయం మొదలైంది.పర్యవసానం గా పులుల సంరక్షణ కోసం 1973లో ప్రాజెక్ట్ టైగర్ ను భారత ప్రభుత్వం ప్రారంభించింది.తద్వారపులుల సంరక్షణ లో మన దేశం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచింది.

ఇది బహిరంగ రహస్యం. మొదట 9 రిజర్వ్‌లు, 18,278 చ.కి.మీ.ల నుండి నేడు 58 రిజర్వ్‌లు, 84,488 చ.కి.మీ.కు పెరిగింది. ఇది దేశ భూభాగంలో 2.6% కావడం గమనార్హం. రిజర్వ్ ఫారెస్ట్‌ల ఏర్పాటు,ఆదివాసీల తోడ్పాటు, సుశిక్షితులైన అటవీ అధికారుల స్ఫూర్తి దాయక మైన మార్గదర్శకత్వం,క్షేత్ర స్థాయి అటవీశాఖ సిబ్బంది త్యాగాల ఫలితంగా 2006లో 1,411గా ఉన్న పులుల సంఖ్య 2022లో 3,682కి పెరిగింది.ప్రపంచ పులుల్లో 75 % భారత్‌లోనే ఉన్నాయి.ఈ అద్భుతమైన విజయగాథ చిరస్మరణీయమే.రిజర్వ్ అడవుల లో పెరుగుతున్న పులులు ఇరుకు గా మారిన వాటి ఆవాసాల లో ఇమడలేక రిజర్వ్ అడవుల్లో చోటు చాలక 35-40% పులులు ఇప్పుడు రిజర్వ్ ఫారెస్ట్ బయట కు వలస వెళ్లాల్సి వస్తోంది. నూతన ఆవాసాల అన్వేషణలో పులులు గ్రామాలు, పొలాలు, రోడ్లతో కూడిన జనావాసాల వైపు దూసుకు వస్తున్నాయి. దీంతో మనిషి-పులి ఘర్షణలు పెరుగుతున్నాయి.మనుషుల, పశువుల ప్రాణనష్టం జరుగుతోంది. ఫలితంగా పులుల పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత,భయం పెరిగి వాటిని వేటాడే పరిస్థితులు వస్తున్నాయి.

తెలంగాణ, కర్ణాటకతో సహా పలు రాష్ట్రాల్లో ప్రజల ఆగ్రహానికి పెద్ద సంఖ్యలో పులులు బలైన వైనం బహిరంగ రహస్యమే. దీనికి తోడు అంతర్జాతీయ విఫణిలో పులి చర్మానికి,గోర్లకు ఉన్న డిమాండ్, "ఔషధ గుణాలు ఉన్నాయి" అనే మూఢ నమ్మకాల కారణంగా వేటగాళ్ల ఉచ్చులో పడి రిజర్వ్ అడవుల లోపలే అడపా తడపా పులులు ప్రాణాలు కోల్పోతున్నాయి.దుర్భేద్యమైన రిజర్వ్ అడవుల లోనే పోచింగ్ సాధ్యమైనప్పుడు రిజర్వ్ అడవుల బయట పులుల ను పోచింగ్ బెడద నుండి కాపాడడం కష్టం గా మారుతుందని చెప్పక తప్పదు.ఈ సమస్య పరిష్కారానికి 2025 అక్టోబర్ 6 న డెహ్రా డూన్ లోని ఫారెస్ట్ రీసెర్చ్ ఇన్ స్టిట్యూట్ లో జరిగిన వైల్డ్ లైఫ్ వీక్ లో భాగం గా కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ మరియు నేషనల్ టైగర్ కన్ సర్వేషన్ అథారిటీ లు సంయుక్తం గా 88.7 కోట్ల రూపాయల బడ్జెట్ తో మూడు సంవత్సరాల కాలపరిమితి తో ఖా= అనే వినూత్న పులుల సంరక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.

ఖచీజూ జష్టుఎజూఅశీఅం శీట ్ష్రవ ఝుతీష్ట్ర ూాఝుతీఎ 2025 గ్రహీత సుప్రియా సాహు గారు కూడా ఈ కార్యక్రమాన్ని ఆహ్వానించదగినదిగా అభివర్ణించారు.

రిజర్వ్ ఫారెస్ట్ బయట కూడా శాస్త్రీయంగా, ల్యాండ్‌స్కేప్ ఆధారితంగా పులులను కాపాడటం.

అదే సమయంలో మనుషుల ప్రాణాలు, జీవనోపాధికి భంగం కలగకుండా చూడటం. రియాక్టివ్‌గా కాకుండా ప్రో-యాక్టివ్‌గా,టెక్నాలజీ మరియు ప్రజల భాగస్వామ్యంతో పని చేయడమే దీని స్ఫూర్తి. త్రిముఖ వ్యూహంగా టి.ఓ.టి.ఆర్ పని చేస్తుంది?1. ఘర్షణ తగ్గింపు. కమ్యూనికేషన్ సిస్టమ్స్ అప్‌గ్రేడ్,త్వరితగతిన స్పందించే రెస్క్యూ టీములు,రెస్క్యూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మెరుగుపరచడం. 2.సహజీవనం. రిజర్వ్ అడవుల బయట మనుషులు-పులులు కలిసి జీవించే పరిస్థితులు సృష్టించడం. 3.ప్రజల విశ్వాసాన్ని చూర గొనడం.అవేర్నెస్ కార్యక్రమాలు,నష్టపోయిన వారికి సకాలంలో పరిహారం. ఆలస్యం చేస్తే ప్రజలు ప్రభుత్వంపై నమ్మకం కోల్పోతారు.గ్రామస్తులను భాగస్వాములుగా చేయాలి.

**దేశం లో 9 రాష్ట్రాలు, 40 డివిజన్లలో పైలెట్ ప్రాజెక్ట్**

అల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ 2022 ప్రకారం 212 ఫారెస్ట్ డివిజన్లలో పులులు ఉన్నాయి.వాటిలో మొదటి ఫేజ్‌గా 9 రాష్ట్రాల్లోని 40 డివిజన్లను ఎంపిక చేయడం జరిగింది. అప్త్తరాఖండ్,ఉత్తర ప్రదేశ్,రాజస్థాన్,మధ్య ప్రదేశ్,మహారాష్ట్ర,కర్ణాటక, తమిళనాడు,అస్సాం, తెలంగాణలు. తెలంగాణలో కవ్వాల్ టైగర్ రిజర్వ్ ను ఎంపిక చేయడం హర్ష నీయమే.సమీప గతం లో మహారాష్ట్రలోని తాడోబా,తిప్పేశ్వర్, ఛత్తీస్‌గఢ్ ఇంద్రావతి నుండి కవ్వాల్‌కు పులులు వచ్చేందుకు కుమ్రం భీం టైగర్ కన్జర్వేషన్ కారిడార్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఒక రిజర్వ్ నుండి మరో రిజర్వ్‌కు పులులు వలస వెళ్లే క్రమంలో అనివార్యంగా రిజర్వ్ బయట వాటి సంచారం కనిపిస్తోంది.అందుకే రిజర్వ్ బయట వాటి సంరక్షణ కోసమే టి.ఓ.టి.ఆర్ ను ప్రతిపాదించారు.

**ఎదురౌతున్న సవాళ్లు**

గతంలో రిజర్వ్ ఫారెస్ట్‌లను వ్యతిరేకించిన రాజకీయ పార్టీలే నిన్న గాక మొన్న టైగర్ కారిడార్ ప్రాంతాల లో నివసిస్తున్న గిరిజనులను, సమీప ప్రాంతాల లో నివసిస్తున్న గిరిజనేతరులను టైగర్ కారిడార్ కు వ్యతిరేకం గా రెచ్చ గొట్టిన వైనం శోచనీయం. పులుల సంరక్షణతో పర్యావరణ పరిరక్షణ,సుస్థిరత తో కూడిన అభివృద్ధి జరుగుతుందన్న విషయాన్ని పక్కన పెట్టి కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ఈ ధోరణిని ప్రదర్శించడం దురదృష్టకరమనేది పులుల సంరక్షణ నిపుణుల నిశ్చితాభిప్రాయం.ఎందుకంటే టైగర్ కారిడార్ మూలం గా పోడు సేద్యం చేసుకుంటున్న గిరిజనులు, గిరిజనేతరుల ఆవాసాలు చెదిరి వారి మనుగడే ప్రమాదంలో పడుతుందని వాదిస్తున్న రాజకీయ పార్టీల నేతలు దేశంలో అనేక ఇతర రాష్ట్రాల లో పాలన కొనసాగిస్తున్న తమ పార్టీ ప్రభుత్వాలు అభివృద్ధి సాకుతో లక్షల హెక్టార్ల అటవీ భూముల ను కార్పొరేట్లకు అప్పణంగా అప్పగిస్తుంటే మౌనం గా ఉండడం వారి ద్వద్వ నీతి కి నిదర్శనమే ననేది పర్యావరణ వేత్తల అభిప్రాయం.

ఈ పరిస్థితుల లో కుమ్రం భీం టైగర్ కారిడార్ లో పోయినేడాది ప్రవేశపెట్టిన టి.ఓ.టి.ఆర్ కు రాజకీయ పార్టీల నేతలు ఏ విధం గా సహకరిస్తారో వేచి చూడక తప్పదు.మరోవైపు గ్రామాల్లో పులి మ్యానీటర్ గా మారింది "పులి వస్తే చంపేయాలి" అనే భయం ఉంది.ఈ భయాన్ని పోగొట్టి "పులి ఉంటే అడవి బాగుంటుంది,అడవి తోనే మానవ మనుగడ సుస్థిర మౌతుందనే అవగాహన ప్రజల లో కలిగించాలి .

టెక్నాలజీ తోడ్పాటు- మానవ వనరుల కల్పన- గిరిజన భాగస్వామ్యంతో పైలట్ ప్రాజెక్ట్ అమలులో వున్న రాష్ట్రాల్లో కెమెరా ట్రాప్స్ , జీపీఎస్ కాలర్స్ ,డ్రోన్స్ , ూ× నిఘా, ముందస్తు హెచ్చరికలతో పాటు శిక్షణ పొందిన అటవీ సిబ్బంది,వెటర్నరీ డాక్టర్లు,రెస్క్యూ టీములు పని చేస్తాయి.బాధితులకు పరిహారం వేగంగా అందించడం కూడా జరుగుతోంది. ఇక్కడ అత్యంత కీలకం ఆదివాసీ భాగస్వామ్యం. శతాబ్దాలుగా అడవిలో బ్రతికే గిరిజనులకు పులి కదలికలు,అడవి రహస్యాలు బాగా తెలుసు. వారిని "ఖీశీతీవర్ +ఝుతీఎం" గా, "జుఎశీ-ప్ర్తబఊఎవం" గా నియమిస్తే ఖా= 200% సక్సెస్ అవుతుంది.వారిని భాగస్వాములు చేయకుండా పై నుండి ఉత్తర్వులు ఇస్తే ఈ ప్రాజెక్ట్ ఆశించిన ఫలితాల ను అందించడం లో విఫలమయ్యే ప్రమాదం ఉంది.

**ప్రపంచం నుండి మనం ఏం నేర్చుకోవచ్చు?**

నేపాల్‌లో బఫర్ జోన్ కమ్యూనిటీ ఫారెస్ట్ మోడల్ సక్సెస్ అయ్యింది.అక్కడ స్థానికులకు టూరిజం ఆదాయంలో వాటా ఇచ్చారు.ఫలితంగా వారు స్వచ్ఛందంగా పులులను కంటికి రెప్ప లా కాపాడుతున్నారు. రష్యాలో "అమూర్ టైగర్ " కోసం గ్రామాల చుట్టూ ఎర్లీ వార్నింగ్ సిస్టమ్ పెట్టారు.

మనం కూడా ఇలాంటి మోడల్స్ ని ఆచరణలో కి తెస్తే మరిన్ని ఆశించిన ఫలితాలు రావచ్చు.

**రిజర్వ్ అడవుల బయట కూడ పులి సంరక్షణ సాధ్యమే?**

అంకితభావం గల అటవీ అధికారుల పర్యవేక్షణలో క్షేత్ర స్థాయి సిబ్బంది నిరంతర నిఘాలో రిజర్వ్ అడవుల లో పులుల సంఖ్య పెరిగినట్టే, ఈ ప్రాజెక్ట్ విజయవంతమైతే పులి బఫర్ జోన్ దాటి టైగర్ కారిడార్‌లో కూడా సురక్షితంగా బతక గలుగుతుంది. అనుకూలమైన వాతావరణంలో సంతానోత్పత్తి సైతం చేయగలుగుతుందని గతం లో సిర్పూర్ అడవుల్లో ఫాల్గుణ పేరు గల ఆడ పులి ఋజువు చేసిన వైనం తెలిసినదే. 1973 ప్రాజెక్ట్ టైగర్ అద్భుత విజయాన్ని సాధించింది.ఈ నేపథ్యంలో అదే స్ఫూర్తితో ఈ పైలట్ ప్రాజెక్ట్ ని అమలు చేయడంలో అటవీశాఖ రాష్ట్ర స్థాయి నుండి క్షేత్ర స్థాయి వరకు పరిపూర్ణ సమన్వయంతో ప్రజలతో మమేకమై పని చేయాలి.తాడోబా,కన్హా తదితర రిజర్వ్ అడవుల లో పనిచేస్తున్న క్షేత్ర స్థాయి అటవీశాఖ సిబ్బందికి ఇచ్చిన విధం గా మన కవ్వాల్ పులుల సంరక్షణ ప్రాజెక్ట్ లో పని చేసే క్షేత్ర స్థాయి సిబ్బందికి సైతం అదనపు ప్రోత్సాహకాలను ఇవ్వాలి.ఈ పైలట్ ప్రాజెక్ట్ విజయం కోసం చిత్త శుద్ధి తో పనిచేస్తున్న ప్రభుత్వాల కూ , పౌర సమాజానికి, పత్రిక లూ, ప్రసార సాధనాల సహకారం,వన్య ప్రాణుల సంరక్షణ కోసం చిత్త శుద్ధి తో పనిచేస్తున్న ప్రభుత్వేతర సంస్థ ల క్రియాశీలక పాత్ర లు తోడైతే ఇది 21వ శతాబ్దపు అతి గొప్ప "పెద్ద పులి సంరక్షణ" కార్యక్రమంగా నిలుస్తుందని చెప్పక తప్పదు.వన్య ప్రాణుల లో అతి పెద్ద మాంసాహారులైన పులులతో మానవాళి శాంతియుత సహజీవనం సాధ్యమనే నిపుణుల "నమ్మకం" వంద శాతం "నిజం"గా మారుతుందో లేదో రాబోయే కాలమే తేల్చి చెప్పాల్సి ఉంది.

డా. నీలం సంపత్
డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ ఒ సామాజిక కార్యకర్త
సెల్: 9866767471

## శశికిరణ్ కొమాండూర్ 'శ్రీమద్రామాయణం'కు తెలుగు వర్సిటీ సాహితీ పురస్కారం

**హైదరాబాద్:ఆగస్టు 13 (తెలంగాణ వాణి ప్రతినిది)**

ప్రముఖ కవి,తెలంగాణ గవర్నర్ జాయింట్ సెక్రటరీ, సీనియర్ గ్రూప్-1 అధికారి శశికిరణ్ కొమాండూర్ రచించిన పద్య మహాకా వ్యం 'శ్రీమద్రామాయణం' 2024 సంవత్సరానికి ప్రతిష్ఠాత్మక సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వ విద్యాలయ సాహితీ పురస్కారానికి ఎంపికైంది.పరిపాలనా విధులు నిర్వహిస్తూనే రెండు దశాబ్దాలుగా సాహిత్య సాధన కొనసాగిస్తున్న శశికిరణ్ సామాన్య పాఠకుడికీ సులభంగా అర్థమయ్యే వాడుకభాషలో, ఛందోబద్ధంగా 'శ్రీమద్రామాయణం'ను రచించారు.




**ప్రముఖ ప్రచురణ సంస్థ ఎమెస్కో ఈ మహాకావ్యాన్ని ప్రచురించింది.**

సాహితీవేత్తగానే కాకుండా, వ్యక్తిగత జీవితంలో అత్యున్నత నైతిక విలువలు,నిజాయితీ కలిగిన అధికారిగా శశికిరణ్ గారికి గొప్ప పేరుంది. గతంలో భారత ప్రభుత్వ కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారానికి పరిశీలించినప్పటికీ ఆయన దానిని సున్నితంగా తిరస్కరించారు.ఆ సమయంలో ఆయన సంబంధిత కేంద్ర మంత్రి వద్ద విధులు నిర్వర్తిస్తుండటంతో ఏ చిన్న విమర్శకు తావివ్వకూడదన్న ఉద్దేశ్యంతో,పదవిలో ఉన్నప్పుడు తన శాఖ నుంచి అవార్డు తీసుకోవడం నైతికం కాదని ఆ అవకాశాన్ని వదులుకున్నారు.నైతిక విలువలకు ప్రాధాన్యమిస్తూ తనదైన సాహిత్య ప్రస్థానాన్ని కొనసాగిస్తున్న శశికిరణ్‌కు ఈ పురస్కారం లభించడం పట్ల కవులు, రచయితలు, ఉన్నతాధికారులు హర్షం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

**శశికిరణ్ కొమాండూర్ కు గ్రూప్ -1 అధికారుల సంఘం అధ్యక్షులు,లోక్ భవన్ అధికారుల సత్కారం**

తెలుగు విశ్వవిద్యాలయ సాహితీ పురస్కారానికి ఎంపికైన శశికిరణ్ కొమాండూర్ ను గ్రూప్ -1 అధికారుల సంఘం అధ్యక్షులు మామిండ్ల చంద్ర శేఖర్ గౌడ్,గవర్నర్ ఉప కార్యదర్శి జి పల్లవి,ప్రెస్ సెక్రటరీ మామిండ్ల దశరథం, సమన్వయ అధికారి మరళీ చార్యులు,అకౌంట్ ఆఫీసర్ శైలజ ,అసిస్టెంట్ కంప్ట్రోలర్ జెడ్ హెరాల్డ్ డేవిడ్,ఉద్యానవన అధికారిణి మాలిని,డి ఈ ఈ శ్రీధర్,సెక్షన్ ఆఫీసర్ ఎస్ రామచంద్రం, సాంఖ్యక అధికారి శ్రీకాంత్ ఏ ఈ ఈ లు హర్ష వర్ధన్, త్రిష లులోక్ భవన్ లో సత్కరించారు. లోక్ భవన్ ఉద్యోగులు సిబ్బంది ప్రత్యేకంగా శశికిరణ్ కొమాండూర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



## మార్పు కోసమే జన చైతన్య యాత్రలు

**158 బహిరంగ సభలు.. 460 గ్రామాలు, బస్తీల మీదుగా ప్రచారం**

**సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా**

కొత్తగూడెం, ఆగస్టు 13 (తెలంగాణ వాణి) ప్రజా చైతన్యంతోనే అసలైన మార్పు సాధ్యమని సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాజీలేని పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. సీపీఐ జాతీయ కమిటీ పిలుపు మేరకు 'బద్లావ్ జరూరీ హై' నినాదంతో ఆగస్టు 6 నుంచి 12 వరకు జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన జన చైతన్య యాత్రలు విజయవంతమయ్యాయని గురువారం శేషగిరి భవన్‌లో ఆయన తెలిపారు. పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం నుంచి అశ్వారావుపేట వరకు సాగిన యాత్రలు జిల్లాలోని 23 మండలాల్లో 460 గ్రామాలు, బస్తీల మీదుగా కొనసాగాయని చెప్పారు .యాత్రలో భాగంగా 158 బహిరంగ సభలు నిర్వహించి



సుమారు మూడు లక్షల మందిని నేరుగా కలసి ప్రజా సమస్యలు, పార్టీ పోరాట పంథాపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, ప్రజా హక్కులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరుస్తామని అన్నారు. యాత్ర స్ఫూర్తితో సెప్టెంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించే జాతీయ స్థాయి ధర్నా, బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో తరలివెళ్తామని సాబీర్ పాషా వెల్లడించారు.

## విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా విద్యాబోధనచేపట్టాలి : కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్:ఆగస్టు 13 (తెలంగాణ వాణి)**

కరీంనగర్ ముకారాంపురం లోని ఓల్డ్ హైస్కూల్ క్యాంపస్‌లో ఉన్న ఇంటిగ్రేటె డ్ బాలుర హాస్టల్‌ను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా గురు వారం పరిశీలించారు. అంతకుముందు డాక్టర్ స్ట్రీట్‌లోని అర్బన్ రెసిడెన్షి యల్ స్కూల్‌ను ఆమె సందర్శించి,అక్కడి పరిస్థి తులను పరిశీలించారు. అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌లో లీకేజీలు,కిచెన్ షెడ్డు,తాగునీరు,టాయి లెట్లు తదితర మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను గుర్తించిన కలెక్టర్.. వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరిచి విద్యార్థులకు అనుకూలమైన వాతావరణం కల్పించాలని సూచించారు. మరమ్మతు పనులు పూర్తయ్యే వరకు అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌లో చదువుతున్న విద్యా ర్థులను ముక్రాంపురంలోని ఓల్డ్ హైస్కూల్ క్యాంపస్‌లో ఉన్న ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌కు తరలించి, అక్కడే హాస్టల్ వసతితో పాటు తరగతుల నిర్వహణ, విద్యాబోధన కొనసాగిం చాలని కలెక్టర్ సూచించారు.ఈ మేరకు ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌ను పరిశీలించిన కలెక్టర్ చిత్రా మిశ్రా.. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతి, భోజనం, తాగునీరు తదితర



సౌకర్యాలు కల్పించాలని విద్యా శాఖ అధికారులను ఆదేశించారు.కొద్దిరోజుల పాటు విద్యా ర్థులను జాగ్రత్తగా చూసుకుంటూ, తరగతులు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు .అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌లో మరమ్మతు పనులు పూర్తయిన వెంటనే విద్యార్థులను తిరిగి అక్కడికి తరలించాలని అధికారులకు ఆదేశించారు. విద్యార్థుల విద్యకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్‌రెడ్డి,మిల్కూరి శ్రీనివాస్‌త పాల్గొన్నారు.



## క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్ల పంపిణీ

**బెల్లంపల్లి, ఆగస్టు 13 (తెలంగాణ వాణి):**
క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా బెల్లంపల్లి వంద పడకల ఏరియా ఆసుపత్రిలో గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 15 మంది నిరుపేద క్షయ వ్యాధిగ్రస్తులకు ఉచిత పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్, ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ తదితరులు కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ నరేందర్ మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వాడడంతో పాటు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా త్వరగా కోలుకోవచ్చని తెలిపారు. జిల్లాలో క్షయ వ్యాధిగ్రస్తులకు స్వచ్ఛంద సంస్థలు, దాతల సహకారంతో పౌష్టికాహార కిట్లు అందిస్తున్నామని చెప్పారు. మరింత మంది దాతలు ముందుకు వచ్చి క్షయ వ్యాధిగ్రస్తులకు అండగా నిలిచి, వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కోరారు.డాక్టర్ సుధాకర్ నాయక్ మాట్లాడుతూ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహార కిట్ల పంపిణీ చేపడుతున్నట్లు తెలిపారు. క్షయ వ్యాధి రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. అనంతరం వ్యాధిగ్రస్తులకు క్షయ వ్యాధి నివారణ, చికిత్స, పౌష్టికాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి పర్యవేక్షణాధికారి డాక్టర్ రవి, జిల్లా ప్రజారోగ్య ప్రచార అధికారి వెంకటేశ్వర్లు, ఆరోగ్య విస్తరణ అధికారులు సత్తయ్య, వెంకటేశ్వర్లు, నాందేవ్, ఆరోగ్య విద్యాధికారి శ్రీనివాస్, నేత్ర వైద్య సహాయకుడు శంకర్, మధుబాబు, మురళి, క్షయ వ్యాధి నియంత్రణ విభాగం సీనియర్ చికిత్స పర్యవేక్షకుడు శశికాంత్, ప్రయోగశాల సాంకేతిక నిపుణుడు యాదవ్, లయన్స్ క్లబ్ సభ్యులు కుక్కల నర్సయ్య, మెరుగు ప్రభాకర్, రాజమల్లు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటీఐలో ఉత్సాహంగా వాలీబాల్ పోటీలు



**మంచిర్యాల,ఆగస్టు 13 (తెలంగాణ వాణి):**
ప్రభుత్వ ఐటీఐ,ఏటీసీ కేంద్రంలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలను మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధరణి మధుకర్, టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ పోటీల్లో జిల్లాలోని సుమారు ఎనిమిది ఐటీఐల నుంచి విద్యార్థులు పాల్గొని ఉత్సాహంగా ప్రతిభను ప్రదర్శించారు.ఈ సందర్భంగా గడియారం శ్రీహరి మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, ఆరోగ్యకరమైన పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు ఇటువంటి క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ప్రభుత్వ ఐటీఐ,ఏటీసీ కేంద్రంలో ఉన్న కాంపౌండ్ వాల్ తదితర సమస్యలను మేయర్ ధరణి మధుకర్ సహకారంతో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జన్నారం ఐటీఐ ప్రిన్సిపాల్ రమేష్, వరంగల్ ప్రిన్సిపాల్ రమేష్, టీఎన్జీవో నాయకులు, ఐటీఐ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కమలానగర్‌ను కరుణించిన ఎమ్మెల్యే



**నిర్మల్, ఆగస్టు 13(తెలంగాణ వాణి ప్రతినిధి)**
నిర్మల్ మున్సిపాలిటీ శివారు ప్రాంతమైన కమలానగర్ కాలనీ కి సంబంధించిన కనీస సౌకర్యాలు లేమి గురించి స్థానిక ఎమ్మెల్యేను కలిసి ఈరోజు విన్నవించడం జరిగింది. ముఖ్యంగా కాలనీలో డ్రైనేజీ సౌకర్యం లేకపోవడం వలన మురికి నీరు అంతా రోడ్లపై పారుతుంది. అలాగే సిసి రోడ్డు లేకపోవడం వలన వర్షాకాలంలో కాలనీలోని రోడ్లన్నీ బురద మయంగా మారి చాలా ఇబ్బందిగా ఉంటుంది. అలాగే కాలనీకి మిషన్ భగీరథ పైపులైను లేక తాగునీటి సరఫరా లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలో సరిపడ విద్యుత్ స్తంభాలు లేని కారణంగా రాత్రి ల్లో చీకటి మయంగా ఉండి పాముల సంచారం అధికమవుతుంది. పలు సమస్యల గురించి విన్నవించిన వెంటనే ఎమ్మెల్యే స్థానిక విద్యుత్ శాఖ డి ఇ తో ఫోన్లో మాట్లాడి విద్యుత్ స్తంభాలు త్వరగా అమర్చాలని ఆదేశించడం జరిగింది. అందుకు కాలనీవాసులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో కాలనీ ప్రెసిడెంట్ మధుసూదన్ , రమేష్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి మరియు గంగేశ్వర్, సాయికుమార్ తదితరులు ఉన్నారు.

## భైంసాలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**జాతీయ జెండాలతో కదం తొక్కిన విద్యార్థులు దేశభక్తి నినాదాలతో మార్మోగిన భైంసా**



**నిర్మల్ - భైంసా: ఆగస్టు 13 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
దేశభక్తి జాతీయ సమైక్యతను చాటుతూ భైంసా పట్టణంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు.బాలాజీ ఆలయం నుంచి బస్టాండ్ వరకు సాగిన ర్యాలీలో జాతీయ జెండాలను చేతబూనిన విద్యార్థులు,ప్రజాప్రతినిధులు, నాయకులు దేశభక్తి నినాదాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు.ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్,మున్సిపల్ చైర్మన్ తుమ్మోల్ల దత్తాత్రి,వైస్ చైర్మన్ మీర్జా ఇద్రీస్ బేగ్, కౌన్సిలర్లు,బీజేపీ నాయకులు, కార్యకర్తలతో పాటు వివిధ పాఠశాలలు,కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, మున్సిపల్ చైర్మన్ తుమ్మోల్ల దత్తాత్రి, వైస్ చైర్మన్ మీర్జా ఇద్రీస్ బేగ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకోవడంతో పాటు జాతీయ ఐక్యతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ర్యాలీ ఆద్యంతం ఉత్సాహంగా సాగింది. జాతీయ జెండాలతో కళకళలాడిన ప్రధాన రహదారులు,దేశభక్తి నినాదాలతో మార్మోగిన పట్టణం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, పంద్రాగస్టు వేడుక ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

**నిజామాబాద్, ఆగస్టు 13 : (తెలంగాణ వాణి ప్రతినిధి)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 15న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టనున్న నేపథ్యంలో, జిల్లా స్థాయిలో ఈ కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లపై కలెక్టర్ భవేష్ మిశ్రా గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు. ఈ నెల 15న సంగారెడ్డిలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మధ్యాహ్నం రెండు గంటల సమయంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టనుండగా, జిల్లా స్థాయిలో నిజామాబాద్ నగరంలోని భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ లో ఈ కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో నిర్వహించేలా జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేపట్టింది. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ సలహాదారులు, ఎం.పీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు, రేషన్ డీలర్లు, రేషన్ కార్డు లు కలిగిన లబ్దిదారులు హాజరు కానున్న దృష్ట్యా, పక్కాగా ఏర్పాట్లు ఉండాలన్నారు. వేదికను అందంగా ముస్తాబు చేయాలని, ప్రోటోకాల్ ను అనుసరిస్తూ ప్రజాప్రతినిధులకు ఆహ్వానాలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడ కూడా గందరగోళానికి



తావు లేకుండా ముందస్తుగానే పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, సీటింగ్ అరేంజ్మెంట్, పార్కింగ్ వంటి అన్ని ఏర్పాట్లు చక్కబెట్టుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు బాధ్యతలు పురమాయించారు. అలాగే, ఈ నెల 15న ఉదయం వేళలో పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు కూడా ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, సాధించిన పురోగతిని సమగ్రంగా తెలిపేలా ముఖ్య అతిథి ప్రసంగం నివేదిక ఉండాలన్నారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు సంబంధించి స్టాళ్ళను, శకటాలను ఏర్పాటు చేయాలన్నారు. దేశభక్తిని పెంపొందించేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని, స్వాతంత్ర్య సమరయోధులను, వారి కుటుంబీకులను ఘనంగా సత్కరించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. అధికారులు, అనధికారులు, ప్రముఖులు, మీడియా ప్రతినిధులు, ప్రశంసా పత్రాల గ్రహీతలు, ప్రజలు వేడుకలను వీక్షించేందుకు వీలుగా సీటింగ్ అరేంజ్మెంట్ చేయాలని అన్నారు. ప్రశంసా పత్రాల పంపిణీ, పతాక ఆవిష్కరణ, వేదిక అలంకరణ, టెంట్, కుర్చీలు, సౌండ్ సిస్టం, మైక్, ప్రోటోకాల్ ప్రకారంగా ప్రముఖుల ఆహ్వానం, నిరంతర విద్యుత్ సరఫరా, అత్యవసర ఏర్పాట్లు, అగ్నిమాపక, వైద్య సేవలు తదితర అన్ని ఏర్పాట్లను సరి చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లో, పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే పంద్రాగస్టు వేడుకలకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, జిల్లా రెవెన్యూ అధికారి బి.గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ట్రైనీ ఆర్డీఓ సందీప్, డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డీఆర్డీఓ సాయన్న, సీ.పీ.ఓ కిషన్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గిరిజనుల గుండెల్లో కలెక్టర్ 'రాజర్షిషా' శ్రమ.. ఊరికే ఆయన పేరిట నామకరణం!




**ఆదిలాబాద్, ఆగస్టు : 13 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
పట్టిపీడిస్తున్న పేదరికం.. సరైన నివాసం లేక ఇబ్బందులు పడుతున్న మారుమూల కొలాం గిరిజనుల జీవితాల్లో జిల్లా కలెక్టర్ రాజర్షిషా సరికొత్త వెలుగులు నింపారు. నిరుపేదలకు ఇళ్ల పట్టాలతో పాటు 'ఇందిరమ్మ గృహాలు' మంజూరు చేసి, వారి సొంతింటి కలను నిజం చేయడంలో చూపిన ప్రత్యేక చొరవకు గిరిజనులు నీరాజనాలు పట్టారు. తమ బతుకుల్లో మార్పు తెచ్చిన అధికారిపై ప్రత్యేక అభిమానంతో, దహిగూడ కొలాం గూడేనికి 'రాజర్షిషాగూడ' అని నామకరణం చేసుకుని తమ కృతజ్ఞతను చాటుకున్నారు.పిప్పలధరి పంచాయతీ పరిధిలోని దహిగూడ (రాజర్షిగూడ)లో పర్యటించిన జిల్లా కలెక్టర్, గ్రామంలో నిర్మాణం పూర్తయిన మూడు ఇందిరమ్మ గృహాలకు సంబంధించి గృహ ప్రవేశ వేడుకలను స్వయంగా ప్రారంభించారు. గతంలో 17 మంది పేద గిరిజనులకు ఇళ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, ఆయన చొరవతో మౌలిక వసతులు వేగవంతమయ్యాయని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో కలెక్టర్ గిరిజనులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాభివృద్ధికి మరిన్ని చర్యలు చేపడతామని హామీ ఇస్తూ.. పిప్పలధరి పంచాయతీ పరిధిలో మరో 10 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. గిరిజన కుటుంబాల ఆర్థిక ఎదుగుదలకు మేకలు, పాడి పశువుల (బర్రెలు) యూనిట్ల మంజూరుతో పాటు మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల శిక్షణ, డిగ్రీ చదివిన స్థానిక యువతకు ఆదిలాబాద్‌లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు.గ్రామంలో ప్రధాన సమస్యలైన కరెంట్, సెల్ నెట్‌వర్క్, రవాణా సౌకర్యాలపై కలెక్టర్ వెంటనే స్పందించారు. తరచూ విద్యుత్ నిలిచిపోకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ ఈఈని ఆదేశించగా, సెల్ టవర్ నిర్మాణం కోసం స్థలం కేటాయించి నెట్‌వర్క్ సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఆధార్ కార్డులు లేని వారికి వెంటనే కొత్త ఆధార్ల నమోదు పూర్తి చేయాలని ఇడిఎం, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. అలాగే మారుమూల మామిడికోరి గ్రామానికి రోడ్డు (సి డి వర్క్) సౌకర్యం, జలసిరి కింద రైతులకు ఫార్మ్ పాండ్స్, అర్హులకు చేయూత పెన్షన్లు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ రవీందర్ రాథోడ్, పిడి హౌసింగ్ పీడీ శంకర్, స్థానిక తహశీల్దార్ గోవింద్, ఇతర ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు , గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.




## చేయూత కొత్త పెన్షన్‌లకు దరఖాస్తు చేసుకోవాలి

**సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 13**
**(తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**



అర్హులైన పేదలు, బలహీన వర్గాలకు సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా చేయూత సామాజిక భద్రత పింఛన్ పథకం కింద కొత్త పెన్షన్ లు మంజూరుకు సీఎం, స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు చేయూత పెన్షన్ పథకము అమలు జరుగుతుందని గురువారం డిసిసి మాజీ ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ అన్నారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ తొలిదశలో ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, గీత, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు, తలసేమియా, సికిల్ సెల్ వ్యాధి, హీమోఫీలియా వంటి రక్త సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి కొత్త పెన్షన్లు మంజూరు చేయనున్నారనీ, ఈ గొప్ప అవకా శాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సామాజిక పెన్షన్ల పథకాన్ని ప్రతి ఒక్క పేదలు సద్వి నియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఎండి నయూమ్ షరీఫ్. నాయకులు జక్కిడి బాల్రెడ్డి , రాపర్తి బాలయ్య, ఉప్పల రాజయ్య, ఎర్రోళ్ల ముత్తయ్య, గుత్తా శేఖర్ రెడ్డి, పంగరెక్క కృష్ణ, బోయిని శంకరయ్య,పాశం ధర్మయ్య పాల్గొన్నారు.

## నర్సంపేటలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేసి దేశభక్తిని చాటుదాం : డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**

**నర్సంపేట, ఆగస్టు 13 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు బీజేపీ నర్సంపేట నియోజకవర్గం ఆధ్వర్యంలో గురువారం హర్ ఘర్ తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రివర్ణ పతాకం దేశ ప్రజల త్యాగాలకు ప్రతీక అని అన్నారు. కుల, మతాలకు అతీతంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేసి దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 13 నుంచి 15 వరకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగరవేసి, ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకోవాలని కోరారు. నర్సంపేట




నియోజకవర్గం హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో రాష్ట్రంలోనే నంబర్ వన్‌గా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, విద్యార్థులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మట్టి కుండలో నైవేద్యమే అమ్మవారికి ప్రీతికరం

**చౌటుప్పల్, ఆగస్టు 13 (తెలంగాణ వాణి):**
అమ్మవారికి మట్టి కుండలోనే నైవేద్యం సమర్పించడం ప్రీతికరమని మండల అధ్యక్షులు సిలివేరు శ్రీనివాస్ అన్నారు. పంతంగి గ్రామంలో శ్రావణమాసం కుమ్మరుల తొలి బోనం జాతరను గ్రామ అధ్యక్షులు వట్టిపల్లి జంగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బోనాలను మట్టి కుండల్లోనే సమర్పించాలని సూచించారు. మట్టి కుండల వినియోగంతో ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణకు మేలు జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పోలేపల్లి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాధారపు భగవంత్, ప్రధాన కార్యదర్శి వట్టిపల్లి భాస్కర్, గ్రామ కుల పెద్దలు ఇస్తారి, సుక్కయ్య, మల్లేష్, శ్రీనివాస్, వెంకటయ్య, లింగస్వామి, సురేష్, సోమయ్య, ధనంజయ్, విజయ్, మల్కాపురం గ్రామస్తులు మల్కాజ్గిరి మల్లేష్, కుమ్మరి కులస్తుల మహిళా మణులు తదితర



గ్రామస్తులు పాల్గొన్నారు.



## అయినాపూర్‌లో సీపీఎం ధర్నా

**కొమురవెల్లి, ఆగస్టు 13 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
అయినాపూర్ గ్రామ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో గురువారం పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం పంచాయతీ అధికారి రాజుకు వినతిపత్రం అందజేశారు. వాటర్ ప్లాంట్ ప్రారంభం, అన్ని వీధుల్లో ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు, దోమల నివారణ చర్యలు, పాఠశాలల్లో పరిశుభ్రత కల్పించాలని నాయకులు డిమాండ్ చేశారు. సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఉల్లంపల్లి సాయిలు, సున్నం యాదగిరి, కానుగుల రాజు, ఏనుగుల శీను, పబ్బోజు నవీన్, పాశం చంద్రయ్య, మల్ల అంజయ్య మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## కూనూరులో ఉచిత వైద్య శిబిరం



**భువనగిరి, ఆగస్టు 13 (తెలంగాణ వాణి విలేఖరి):**
కూనూరు గ్రామంలో సర్పంచ్ పాశం శివానంద్ ఆధ్వర్యంలో జెమ్ కేర్ పౌలోమి హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో బీపీ, షుగర్, గుండె పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డా. అనిత, నవీన్, శ్రీకాంత్, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెమ్ కేర్ పౌలోమి వైద్యురాలు డా. అనిత, మార్కెటింగ్ మేనేజర్ నవీన్, క్యాంప్ కోఆర్డినేటర్ శ్రీకాంత్, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గౌరవెల్లి భూ నిర్వాసితులకు వెంటనే పరిహారం ఇవ్వాలి : చాడ వెంకటరెడ్డి



**హుస్నాబాద్, ఆగస్టు 13 (తెలంగాణ వాణి ఆర్‌సి):**
గౌరవెల్లి ప్రాజెక్టు భూనిర్వాసితులకు పెండింగ్‌లో ఉన్న పరిహారాన్ని వెంటనే చెల్లించాలని సీపీఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సీపీఐ ఆధ్వర్యంలో ఆగస్టు 6 నుంచి నిర్వహించిన ప్రజా చైతన్య పాదయాత్ర గురువారం హుస్నాబాద్‌లో ముగిసింది. అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన ముగింపు సభలో చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ రైతులు, నిరుద్యోగులు, యువత సమస్యలపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. గౌరవెల్లి భూనిర్వాసితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. పరిహారం విషయంలో న్యాయం జరగకపోతే సెప్టెంబర్ చివర్లో సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళవేణి శంకర్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, హన్మకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, సిద్దిపేట జిల్లా సహాయ కార్యదర్శి గడిపే మల్లేష్, ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నర్సింహా, హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ జాగీర్ సత్యనారాయణ, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, కనుకుంట్ల శంకర్,ఫోనుగంటి కేదారి, బోయిని అశోక్, గూడెం లక్ష్మి, నేదునూరి జ్యోతి, నాయకులు గూడ పద్మ కిష్టపురం లక్ష్మణ్, బేక్కంటి సంపత్, అందె అశోక్, జనగాం రాజ్ కుమార్, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు



## నకిరేకల్ కాంగ్రెస్ శ్రేణుల ఆత్మగౌరవాన్ని కాపాడాలి

**నకిరేకల్, ఆగస్టు 13 (తెలంగాణ వాణి):**
నకిరేకల్ నియోజకవర్గంలో పార్టీ కోసం కష్టకాలంలో పనిచేసిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల ఆత్మగౌరవాన్ని కాపాడాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ కోరారు. హైదరాబాద్ గాంధీ భవన్‌లో తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి సచిన్ సావంత్‌ను కలిసి నియోజకవర్గంలోని పార్టీ పరిస్థితులపై ఆయన విజ్ఞప్తి చేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు తగిన గౌరవం, గుర్తింపు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



**చౌటుప్పల్, ఆగస్టు 13 (తెలంగాణ వాణి):**
విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా అన్నారు. ధర్మోజిగూడెం మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గురువారం ఏపీఎం యాదయ్యతో కలిసి ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మధ్యాహ్న భోజనం, ఉచిత పుస్తకాలు, ఏకరూప దుస్తులు అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పకీరు శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు సామిడి సంధ్య, రాచకొండ భార్గవ్, జీడిముడ్ల శోభ, గునుగంటి వెంకటేశం, జంగం వెంకటమ్మ, సిసి మామిళ్ళ నర్సింహ్మా, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గూడురు సునీత, వివోఏ సంతోష, మౌనిక, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జనన, మరణ ధ్రువపత్రాల దరఖాస్తులు పెండింగ్

**రోజూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న దరఖాస్తుదారులు**



**వనపర్తి, ఆగస్టు 14 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
: వనపర్తి మున్సిపల్ కార్యాలయంలో జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతోందని దరఖాస్తుదారులు ఆరోపిస్తున్నారు. నూతన కమిషనర్ బాధ్యతలు చేపట్టి నెల రోజులు గడిచినా 500కు పైగా దరఖాస్తులు వివిధ అధికారుల లాగిన్లలో పెండింగ్‌లో ఉన్నాయని వాపోతున్నారు. ధ్రువపత్రాలు అత్యవసరంగా అవసరమైనప్పటికీ రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్య, ఉద్యోగ, పింఛన్, వారసత్వ తదితర అవసరాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఆర్డీఓ, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్ లాగిన్లలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించి ధ్రువపత్రాల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతున్నారు. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని దరఖాస్తుదారులు విజ్ఞప్తి చేశారు.

## ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**ధర్మ సమాజ్ పార్టీ**



**వనపర్తి, ఆగస్టు 13 (తెలంగాణ వాణి):**
గోపాల్‌పేట మండలం మున్ననూరు గ్రామంలో ధర్మ సమాజ్ పార్టీ, బీసీ--ఎస్సీ--ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను కలిసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామంలో నిలిచిపోయిన పాఠశాల, పంచాయతీ భవన నిర్మాణాలు పూర్తి చేయాలని, డ్రైనేజీ ఏర్పాటు, పాఠశాలలో ఉపాధ్యాయుల నియామకం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వసతులు కల్పించాలని కోరారు. విద్యుత్ స్తంభాలు, వైర్లు ఏర్పాటు చేయడంతో పాటు గ్రామాన్ని కలెక్టర్ సందర్శించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జేఏసీ జిల్లా కన్వీనర్ చిలకా బాలరాజ్ సాగర్, డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు వీరపాగ రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు అశోక్, మన్యం, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఉద్యోగ సమస్యల పరిష్కారానికి తహసీల్దార్‌కు మెమోరాండం

**హసన్‌పర్తి, ఆగస్టు 13 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



: యూఎస్‌పీసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ పిలుపు మేరకు యూటీఎఫ్, డీటీఎఫ్, టీపీటీఎఫ్, టీటీయూ తదితర సంఘాల నాయకులు హసన్‌పర్తి తహసీల్దార్‌కు మెమోరాండం సమర్పించారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ సారంగపాణి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి వెంటనే పీఆర్సీ ప్రకటించి, పెండింగ్ డీఏలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షురాలు రమాదేవి, ప్రధాన కార్యదర్శి టి. నరేష్, డీటీఎఫ్ మండల అధ్యక్షుడు టి. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రామచంద్రు, డీటీయూ మండల అధ్యక్షుడు గుర్రం శ్రీనివాస్, సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు అనిల్, భార్గవి పాల్గొన్నారు. డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ డాక్టర్ మోడెం సారంగపాణి, జిల్లా ఉపాధ్యక్షురాలు బి. అంజనీదేవి హాజరయ్యారు.

## అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలి

**-- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్, ఆగస్టు 13 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
: నేర రహిత సమాజ నిర్మాణానికి పోలీసు అధికారులు జవాబుదారీతనం, నిజాయితీతో విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. గంజాయి, గుడుంబా, మాదకద్రవ్యాలు, జూదం, ఆన్‌లైన్ గేమింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలను అరికట్టాలని ఆదేశించారు. సైబర్ నేర బాధితులకు సొమ్ము తిరిగి వచ్చేలా చర్యలు తీసుకోవాలని, మహిళలపై నేరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో సీసీ కెమెరాల ఏర్పాటును ప్రోత్సహించాలని తెలిపారు. పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించి, నాణ్యమైన దర్యాప్తుతో నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ లు పి




మౌనిక , బి సురేందర్ రావు, ఎఎస్పి రుత్విక్ సాయి కొట్టే , డీఎస్పీలు ఎల్ జీవన్ రెడ్డి, కమతం ఇంద్రవర్ధన్, జిల్లా వ్యాప్తంగా ఉన్న సర్కిల్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్హెచ్ఓలు, ఐటీ కోర్, డి సి ఆర్ బి, పోలీసు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రిమ్స్‌లో మరింత మెరుగైన వైద్య సేవలు అందించి మరిన్ని ర్యాంకులు సాధించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**ఆదిలాబాద్, ఆగస్టు : 13 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
బోధనా విధానం, మౌలిక వసతులు, ఇతర ప్రమాణాల ఆధారంగా ఐఐఆర్ఎఫ్ ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో రిమ్స్ వైద్య కళాశాల జాతీయ స్థాయిలో 139వ ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షాను రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, వైద్యుల బృందం మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్‌కు పూలమొక్కను అందజేసి ర్యాంకింగ్స్‌కు సంబంధించిన వివరాలను వెల్లడించారు. వైద్య కళాశాలలో విద్యార్థులకు అందుతున్న నాణ్యమైన విద్య, సౌకర్యాల ఫలితంగానే ఈ గుర్తింపు లభించిందని డైరెక్టర్ తెలిపారు. ఈ ఘనత సాధించిన రిమ్స్ పాలకవర్గాన్ని, అధ్యాపకులను, సిబ్బందిని



కలెక్టర్ అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని మెరుగైన సేవలందించి ఇంకా మంచి ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నరేష్, శిరీష్, సందీప్, ఇతర వైద్యులు పాల్గొన్నారు.

## భైంసాలో ఘనంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవం



**నిర్మల్ - భైంసా: ఆగస్టు 13 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జాతీయ సమైక్యత దేశభక్తిని చాటుతూ భైంసా జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో ఆజాదీ కా అమృత్ మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్ రావు పటేల్ మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా భారతంలో జీవిస్తున్నామని అన్నారు.వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.దేశ ఐక్యత, సమగ్రతను చాటేలా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు,ప్రజా ట్రస్ట్ సభ్యులు,లైబ్రరీ అభ్యర్థులు పాల్గొని స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళులర్పించారు.

## కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు నిర్వహిస్తాం

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**జగిత్యాల/ధర్మపురి, ఆగస్టు 13 (తెలంగాణ వాణి ఆర్‌సి)**
: ధర్మపురి క్షేత్ర అభివృద్ధికి ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ధర్మపురి అభివృద్ధి పనులతో క్షేత్ర రూపురేఖలు మారనున్నాయని అన్నారు. గురువారం ధర్మపురి 15వ వార్డులో అంబేద్కర్ భవన నిర్మాణ పనులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవనంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో షాపింగ్ కాంప్లెక్స్, పై రెండు అంతస్తుల్లో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. గోదావరి పుష్కరాలకు ప్రభుత్వం రూ.117 కోట్లు కేటాయించిందని, అందులో ధర్మపురి అభివృద్ధికి రూ.37 కోట్లతో పనులు చేపడుతున్నట్లు వివరించారు. టీయూఎఫ్ఐడీసీ ద్వారా రూ.15 కోట్లు, అమృత్ పథకం నిధులతోనూ అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. రానున్న గోదావరి పుష్కరాలను



కుంభమేళా తరహాలో ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు. మంత్రి వెంట ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనపట్ల దినేష్ తోపాటు , మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్‌లో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ

**జాతీయ స్ఫూర్తిని చాటిన బీజేపీ శ్రేణులు**

**తిమ్మాపూర్ ఆగస్టు 13 (తెలంగాణ వాణి ప్రతినిధి )**
హర్ ఘర్ తిరంగా అభియాన్‌లో భాగంగా గురువారం తిమ్మాపూర్ బీజేపీ శాఖల ఆధ్వర్యంలో నల్లగొండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నుంచి అలుగునూర్ వరకు ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం ర్యాలీని ప్రారంభించారు. అంతకుముందు నల్లగొండ జడ్పీ పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిని మల్లేశం మాట్లాడుతూ దేశభక్తి, జాతీయ ఐక్యతను పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా అభియాన్ లక్ష్యమన్నారు. ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండాను ఎగురవేసి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. యువత, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ




సభ్యుడు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకుడు గుజ్జ శ్రీనివాసరావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి అడిచర్ల రాజు, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, మండలాధ్యక్షుడు చింతం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, బీజేవైఎం అధ్యక్షుడు గడ్డం అరుణ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శిగా కోమటి నరసింహ

**నకిరేకల్, ఆగస్టు 13 (తెలంగాణ వాణి):**



నకిరేకల్ పరిధిలోని కట్టంగూరుకు చెందిన సీనియర్ బీజేపీ నాయకుడు కోమటి నరసింహను నల్లగొండ జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తూ ఓబీసీ మోర్చాను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

## మహిళ అదృశ్యం.. కేసు నమోదు

**రాయికోడ్, ఆగస్టు 13 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం జంబ్గి (కె) గ్రామానికి చెందిన బైకాడి అనిత (23) అదృశ్యమైనట్లు పోలీసులు తెలిపారు. ఈ నెల 11న ఉదయం సుమారు 9 గంటలకు బట్టలు కుట్టించేందుకు రాయికోడ్ గ్రామానికి వెళ్లిన ఆమె తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు బంధువులు, తెలిసిన వారి వద్ద వెతికినా ఆచూకీ లభించకపోవడంతో అనిత తండ్రి బైకాడి విఠల్ 12న రాయికోడ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఉమెన్ మిస్సింగ్ కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. అనిత ఆచూకీ తెలిసిన వారు రాయికోడ్ పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ చైతన్య కిరణ్ కోరారు.





## వంద అడుగుల జాతీయ జెండాతో విద్యార్థుల భారీ ర్యాలీ

**రామచంద్రాపురం, ఆగస్టు 13 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటుతూ సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం డివిజన్‌లో విద్యార్థులు వంద అడుగుల భారీ జాతీయ జెండాతో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. బీజేపీ రామచంద్రాపురం డివిజన్ అధ్యక్షుడు నర్సింగ్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ప్రారంభించారు. సండే మార్కెట్ నుంచి ప్రధాన వీధుల మీదుగా ర్యాలీ కొనసాగింది. విద్యార్థులు జాతీయ జెండాను చేతబూని దేశభక్తి నినాదాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల్లో జాతీయ జెండాపై గౌరవం, దేశభక్తి, జాతీయ సమైక్యత భావాలను పెంపొందించాల్సిన అవసరం ఉందని నాయకులు తెలిపారు. ర్యాలీ స్థానికులను ఆకట్టుకుంది.

## సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం

**టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదుల వీరస్వామి**



**నర్సంపేట, ఆగస్టు 13 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ, విద్యా, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో నర్సంపేట తహసీల్దార్‌కు ముఖ్యమంత్రికి ఉద్దేశించిన వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదుల వీరస్వామి మాట్లాడుతూ పీఆర్సీ అమలు, పెండింగ్ డీఏలు, బిల్లుల చెల్లింపు, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్, హెల్త్ కార్డుల అమలు, పర్యవేక్షక పోస్టుల భర్తీ తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.ప్రభుత్వం స్పందించకుంటే ఈ నెల 21న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, 29న హైదరాబాద్‌లో మహాధర్నా నిర్వహిస్తామని, సెప్టెంబర్ మొదటి వారంలో చలో అసెంబ్లీ చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యు ఎస్‌పి సి నాయకులు ఎస్ కే.సర్దార్ ,కొమ్మాలు, రమేష్, నందగోపాల్,తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిలో ఘనంగా హిందూ యువ సమ్మేళనం



**ఎల్లారెడ్డి, ఆగస్టు 13 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఎల్లారెడ్డి స్నేహ బ్యాంకెట్ హాల్‌లో హిందూ యువ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి విద్యాభారతి దక్షిణ మధ్య క్షేత్ర పూర్వ విద్యార్థి పరిషత్ సంయోజక్ రెడ్డి హరిస్మరణ్ రెడ్డి వక్తగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని, సమాజం, దేశం కోసం సమయం కేటాయించాలని పిలుపునిచ్చారు. యువత దేశం, ధర్మ పరిరక్షణకు కృషి చేయాలని సందేశమిచ్చారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కామారెడ్డి జిల్లా సహ కార్యవాహ రెడ్డి సాయిలు, బజరంగ్‌దళ్ కార్యకర్తలు, వివిధ గ్రామాల యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చెత్త సేకరణను పకడ్బందీగా పర్యవేక్షించాలి : కలెక్టర్ భవేష్ మిశ్రా



**నిజామాబాద్, ఆగస్టు 13 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఇంటింటికీ తిరిగి చెత్త సేకరణ ప్రక్రియను పకడ్బందీగా పర్యవేక్షించాలని కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం నాగారం శివారులోని డంపింగ్ యార్డును సందర్శించి చెత్త నిర్వహణ ప్రక్రియను పరిశీలించారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి, వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో శుద్ధి చేసి కంపోస్ట్ తయారు చేయాలని సూచించారు. రోడ్లపై పశువులు సంచరించకుండా చర్యలు తీసుకుని, అవసరమైతే గోశాలలకు తరలించాలని నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్‌ను ఆదేశించారు. కలెక్టర్ వెంట అధికారులు పాల్గొన్నారు

## పోలీస్ స్టేషన్‌కు బారికేడ్ల అందజేత




**రాయికోడ్ :ఆగస్టు 13(తెలంగాణ వాణి ప్రతినిధి )**
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రం లోని రాధా కృష్ణ మెమోరియల్ పాఠశాల కరస్పాండెంట్ కవనం పాండు ఆధ్వర్యంలో మంగళవారం నాడు స్థానిక పోలీస్ స్టేషన్ కు బారికేడ్లను అందించడం జరిగింది.వీటిని ఎస్ఐ చైతన్య కిరణ్ కు అందించడం జరిగింది. వీటిని ప్రమాదాలు జరిగే ప్రదేశాలలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్ఐ అన్నారు.బారికేడ్లను అందించడానికి ముందుకు వచ్చిన దాత పాండును ఎస్ఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నవీన్,విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## 80 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**జగిత్యాల/వెల్గటూర్, ఆగస్టు 13 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
వెల్గటూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని 80 మంది లబ్ధిదారులకు రూ.25.56 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అనారోగ్యం, వైద్య చికిత్స తదితర కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రజల సంక్షేమం, పేద కుటుంబాల ఆర్థిక భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంగన భట్ల దినేష్ కుమార్,మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్ల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొల్ల తిరుపతి ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టుల భద్రత టీయూడబ్ల్యూజే ఐజేయూతోనే సాధ్యం

**త్వరలో ప్రతి జర్నలిస్టుకు హెల్త్ కార్డు : రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ**



**సంగారెడ్డి, ఆగస్టు 13 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జర్నలిస్టుల సంక్షేమం, భద్రత కోసం టీయూడబ్ల్యూజే--ఐజేయూ నిరంతరం పనిచేస్తోందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ అన్నారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు అందించే అంశంపై రాష్ట్ర ప్రభుత్వంతో ఇప్పటికే పలుమార్లు చర్చలు జరిగాయని, త్వరలో హెల్త్ కార్డులు అందుతాయని తెలిపారు.సంగారెడ్డి జిల్లా నూతన కమిటీ, పటాన్‌చెరు నియోజకవర్గ నూతన కమిటీ సభ్యులు జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని రాష్ట్ర యూనియన్ కార్యాలయంలో విరాహత్ అలీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను శాలువా, పూలమాలతో సత్కరించారు.ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా మహాసభను విజయవంతంగా నిర్వహించిన జిల్లా కమిటీని అభినందించారు. రెండోసారి జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన బండారు యాదగిరికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. పటాన్‌చెరు నియోజకవర్గ కమిటీ ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేశారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు, ఇంటి స్థలాల కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం పకడ్బందీ ప్రణాళికతో పనిచేస్తామని తెలిపారు. జిల్లాలోని మిగతా ప్రాంతాల్లోనూ త్వరలో కమిటీలు ఏర్పాటు చేస్తామని, జర్నలిస్టుల ఐక్యతతో హక్కుల సాధనకు కృషి చేస్తామని అన్నారు.
కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, రాష్ట్ర నాయకులు బాసిత్, ఫైసల్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనాథ్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి బసవేశ్వర్, చిన్న, మధ్యతరహా పత్రికల జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ చౌహాన్, పటాన్‌చెరు నియోజకవర్గ అధ్యక్షుడు పత్తి నరసింహ, ఇతర నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## యు ఎస్‌పిసి ఆధ్వర్యంలో ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేత



**డిండి ఆగస్టు 13( తెలంగాణ వాణి ప్రతినిధి )**
డిండి మండల కేంద్రంలో పెండింగ్ లో డి ఎ విడుదల చేయాలని తమ సమస్యలను పరిష్కరించాలని డిండి మండల ఉపాధ్యాయులు ఎమ్మార్వో కు వినతి పత్రం అందించారు. మండల అధ్యక్షులు రామారావు మాట్లాడుతూ పి ఆర్ సి ని వెంటనే ప్రకటించి పెండింగ్ డిఏలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పవన్, రాంబాబు, ఖా జా రామతుల్లా, తిరుపతయ్య, యాదయ్య బుజ్జిరాని తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తుకు యువతే బలమైన పునాది

**తిమ్మాపూర్, ఆగస్టు, 13( తెలంగాణ వాణి ప్రతినిధి )**
ఆర్ఎస్ఎస్ తిమ్మాపూర్ ఖండ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా గురువారం కొత్తపల్లిలోని సాయిరాం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన యువ సమ్మేళనం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచారక్ భాను చందర్ జి, తడగొప్పుల శంకరయ్య జి హాజరై యువతను ఉద్దేశించి ప్రసంగించారు.దేశ భవిష్యత్తుకు యువతే బలమైన పునాది అని, యువత క్రమశిక్షణ, దేశభక్తి, అంకితభావంతో ముందుకు సాగాలని వారు సూచించారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, అయితే ప్రజాస్వామ్య నిబంధనల పరిధిలోనే ఆందోళనలు జరగాలని అన్నారు. యువత చేపట్టే ఉద్యమాల్లో దేశ వ్యతిరేక శక్తులు చొరబడకుండా అప్రమత్తంగా



ఉండాలని సూచించారు.దేశాభివృద్ధి, సామాజిక మార్పులో యువత క్రియాశీలకంగా భాగస్వాములు కావాలని, కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా సమాజమంతా ఒక్కటే అనే భావనను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. విద్యతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు.
యోగా, వ్యాయామం, బౌద్ధిక చర్చలను నిత్యజీవితంలో భాగం చేసుకోవడంతో పాటు మొక్కలు నాటడం, ప్లాస్టిక్ నివారణ, రక్తదాన శిబిరాలు వంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో యువత చురుకుగా పాల్గొనాలని కోరారు. యువతను చెడు వ్యసనాలకు దూరంగా ఉంచి, దేశ నిర్మాణాత్మక కార్యక్రమాల్లో భాగస్వాములుగా తీర్చిదిద్దడమే యువ సమ్మేళనాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.
కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ తిమ్మాపూర్ ఖండ కార్యవాహ ఆవుల కుమార్, సహకార్యవాహ మురళి, రమణ, కన్నం సాయి తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ సీపీఎస్ఈయు మండల నూతన కార్యవర్గం ఏర్పాటు



**నాగిరెడ్డిపేట మండలం ఆగస్టు 13:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండలం టీఎస్ సిపిఎస్ ఈయు గురువారం రోజున నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు . కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కంట ఎల్లారెడ్డి , జనరల్ సెక్రెటరీ మోహన్ భగవత్, మాజీ అధ్యక్షులు అవినాష్ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ అధ్యక్షుడిగా కొండా సభత్ కృష్ణను కమిటీ ఎన్నుకున్నారు. జనరల్ సెక్రెటరీగా అరుణ్ కుమార్ ట్రెజరర్ గా పాతూరు శంకర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా దేవయ్య , మహిళ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా వాసవి వైస్ ప్రెసిడెంట్ గా కృష్ణయ్య సెక్రటరీగా అరవింద్ , దిగంబర్ చిరంజీవి ఉదయ్ కిరణ్ నరేష్ అశోక్ ఎన్నికయ్యారు . ఈ సందర్భంగా మండల టిఎస్ సిపిఎస్ఈయు అధ్యక్షులు కొండ సభ కృష్ణ మాట్లాడుతూ కార్యవర్గ సభ్యులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందుండి సమస్యలకు పరిష్కారం దొరికే విధంగా కృషి చేస్తానని, ఉద్యోగస్తులకు తమ వంతుగా లబ్ధి పొందేలా కృషి చేస్తానని తెలిపారు . ఇట్టి కార్యక్రమంలో భాగంగా మండల సిపిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు .



## నాచారం చంద్రశేఖర్ ను వనదుర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

**మెదక్ జిల్లా/ నర్సాపూర్/ ఆగస్టు 13**
**(తెలంగాణ తెలంగాణ వాణి ప్రతినిధి)**
మెదక్ పట్టణంలోని టీఎన్జీవో భవనంలో గురువారం వనదుర్గ భవాని ప్రెస్ క్లబ్ నూతన కమిటీని అధికారికంగా ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో నాచారం చంద్రశేఖర్ ను వన దుర్గ భవాని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా.నూతన అధ్యక్షులు నాచారం చంద్రశేఖర్ మాట్లాడుతూ, ప్రెస్ క్లబ్ కమిటీ తనను ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో బాధ్యతను అప్పగించినందుకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.పత్రికా మిత్రులు, మీడియా మిత్రుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తానని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని చంద్రశేఖర్ తెలిపారు. సమాజంలో జర్నలిజం పట్ల ఉన్న గౌరవాన్ని మరింత పెంపొందించే విధంగా, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే బాధ్యతాయుతమైన పాత్రికేయ వృత్తికి కట్టుబడి పనిచేస్తానని పేర్కొన్నారు.తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్న నూతన కమిటీ సభ్యులతో పాటు పత్రికా, మీడియా మిత్రులందరికీ మరోసారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నూతన కమిటీ సభ్యులు అధ్యక్షులు నాచారం చంద్రశేఖర్ గౌరవాధ్యక్షులు రాజ్ కుమార్ ఉపాధ్యక్షులు అబ్రహం, తిగిట సాయిరాం, చింతల సిద్దు ప్రధాన కార్యదర్శి రాము సహాయ కార్యదర్శులు నరేష్ యాదవ్, సైఫదిన్ కోశాధికారి మహేష్ ముఖ్య సలహాదారులు: ఆకుల పెంటయ్య, ఆంజనేయులు, జయరాజ్ కార్యవర్గ సభ్యులు సాయి గౌడ్, సందీప్ గౌడ్, దుర్గయ్య, మధు, బిక్షపతి, సత్యానంద్ విలేకరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల కడుపు కొడితే ఊరుకునేది లేదు...

- హుజురాబాద్‌లో మిన్నంటిన నిరసనలు..
- కాంగ్రెస్ నాయకుడు స్వామిరెడ్డి ని వెంటనే సస్పెండ్ చేయాలంటూ జర్నలిస్టులు, ప్రజాసంఘాల భారీ ఆందోళన...

**హుజురాబాద్: ఆగస్టు 13, (తెలంగాణ వాణి)**
జర్నలిస్టుల హక్కులపైనా, వారి నివేశన స్థలాలపైనా కక్షపూరితంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుడు గూడూరు స్వామిరెడ్డి తీరును నిరసిస్తూ హుజురాబాద్ లో ఆగ్రహజ్వాలలు మిన్నంటాయి. జర్నలిస్టులకు గత ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల స్థలాలపై న్యాయస్థానంలో వేసిన కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని, సొంత పార్టీ మంత్రులను సైతం దుర్భాషలాడుతున్న స్వామిరెడ్డిని కాంగ్రెస్ నుంచి తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ హుజురాబాద్ ప్రెస్ క్లబ్, ప్రజాసంఘాల ఉమ్మడి ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో భారీ ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. పట్టణ పురవీధుల గుండా సాగిన భారీ ర్యాలీతో హుజురాబాద్ వీధులు హోరెత్తాయి. జర్నలిస్టులతో పాటు ప్రజాసంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామిరెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

**50 మంది విలేకరుల పొట్ట కొట్టే కుట్ర...**
ఈ సందర్భంగా హుజురాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాయిత రాములు, ప్రధాన కార్యదర్శి కామని రవీందర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎలాంటి సంబంధం లేకపోయినా కేవలం కక్ష సాధింపు ధోరణితోనే కోర్టును ఆశ్రయించి 50 మంది పేద విలేకరుల కడుపు కొట్టేందుకు స్వామిరెడ్డి దారుణమైన కుట్రలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. గత 20 ఏళ్లుగా అద్దె ఇళ్లలో ఉంటూ అరకొర ఆదాయంతో దయనీయ జీవితాలు గడుపుతున్న పాత్రికేయుల స్థలాలను లాక్కోవాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. అధికార పార్టీలో ఉంటూనే మంత్రులకు, క్షేత్రస్థాయి నాయకులకు మచ్చ తెచ్చేలా ప్రవర్తిస్తున్న ఆయనపై పార్టీ అధిష్ఠానం తక్షణమే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**బోగస్ బిల్లులు.. ప్రభుత్వ భూమి కబ్జా...**
స్వామిరెడ్డిపై తీవ్రస్థాయిలో అక్రమాల ఆరోపణలు వెల్లువెత్తాయి. ఏ పని చేయకుండానే ఎం.బి రికార్డులు సృష్టించి లక్షలాది రూపాయల ప్రభుత్వ బిల్లులు పొందుతున్నాడని నిరసనకారులు బహిరంగంగా



ఆరోపించారు. అంతేకాకుండా, హుజురాబాద్ పట్టణంలోని సర్వే నంబర్ 125లో గల దాదాపు 300 గజాల విలువైన ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమంగా తన వ్యక్తిగత కార్యాలయాన్ని నిర్మించుకున్నారని ధ్వజమెత్తారు. పనులు చేయకుండానే ఎంబి రికార్డులు సృష్టిస్తూ, ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించే ఇటువంటి వ్యక్తులు జర్నలిస్టుల స్థలాలపై కేసులు వేయడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. “జర్నలిస్టుల ఇళ్ల స్థలాల వ్యవహారంలో నిర్లక్ష్యం తగదు. రాష్ట్ర ప్రభుత్వ మంత్రులు, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ప్రణవ్ బాబు తక్షణమే జోక్యం చేసుకుని ఈ కోర్టు కేసుల చిక్కుముడిని విప్పాలి. విలేకరులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపేది లేదు.” అని ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కళాకారుల ఆటపాటలు.. దద్దరిల్లిన నిరసన..**
ర్యాలీ అనంతరం నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో జర్నలిస్టుల హక్కులు, ఆత్మగౌరవంపై కళాకారులు ఆలపించిన ఉద్యమ గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వారి ఆటపాటలతో నిరసన ప్రాంగణం ఉద్యమ వాతావరణాన్ని తలపించింది. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు చందుపట్ల జనార్ధన్, వేల్పుల రత్నం, సందెల వెంకన్న, ప్రియదర్శిని, మాడుగుల ఓదెలు, సీనియర్ జర్నలిస్ట్ అంబాల ప్రభాకర్‌తో పాటు నియోజకవర్గ పరిధిలోని పాత్రికేయులు, ప్రజాసంఘాల నాయకులు, భారీ సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు. స్వామిరెడ్డి వైఖరి మారకపోతే ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని ఈ సందర్భంగా నాయకులు హెచ్చరించారు.

## తుక్కాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా స్పోర్ట్స్ డ్రెస్- ఉదారత చాటుకున్న ఉపసర్పంచ్ ఆరే రవీందర్



**నర్సాపూర్/ కొల్చారం/ తుక్కాపూర్ / ఆగస్టు13**
**(తెలంగాణ వాణి ప్రతినిధి)**
అరే రవీందర్ గారు గత సంవత్సరం విద్యార్థులందరికీ జనవరి 26 నాడు ఆటలు పోటీలు పెట్టి ప్రతి ఒక్కరికి బహుమతులు అందించడం జరిగింది.. ఈ సంవత్సరం ఆగస్టు 15 దృష్టిలో పెట్టుకొని సుమారు 20000 రూపాయలు గల స్పోర్ట్స్ డ్రెస్ ను ఉచితంగా అందించడం జరిగింది కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు గ్రామ పంచాయతీ సెక్రెటరీ ప్రశాంత్ గారు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు,గణేష్ గారు,ప్రమీల మేడం.. వార్డు సభ్యులు గంగయ్య సుధాకర్ ,మమత శ్రీనివాస్ గ్రామ పెద్దలు అంబాజీరావు ,లింగప్ప, మల్లప్ప, సిద్ధప్ప , సిద్దు, మల్లయ్య, టేక్మాల్ మల్లప్ప, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## బహుజన్ సమాజ్ పార్టీ నల్లగొండ పార్లమెంటు ఇన్చార్జిగా నల్ల ప్రసాద్

**చింతపల్లి ఆగస్టు 13( తెలంగాణ వాణి ప్రతినిధి)**
చింతపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మరియు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో చింతపల్లి గ్రామానికి చెందిన నల్ల ప్రసాద్ కి ఆగస్టు 9న నల్గొండ లో జరిగిన బీఎస్పీ జిల్లా సమీక్షా సమావేశంలో బహుజన్ సమాజ్ పార్టీ నల్గొండ పార్లమెంట్ ఇంచార్జ్ గా ఎన్నికైన సందర్భంగా నల్ల ప్రసాద్ ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎర్ర జగన్, ఎంఆర్పీఎస్ జిల్లా కార్యదర్శి కుర్మేటి వెంకటరమణ,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు చెన్నయ్య,మాజీ చింతపల్లి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఎర్ర వెంకటయ్య, సమాచార ప్రచార సమితి అధ్యక్షులు ఏనుగుల వెంకటయ్య, రాములు,నల్ల ఆంజనేయులు,



మొగులయ్య ,సురేష్ , శ్రీను ,కుమార్ ,జగన్, నాగయ్య, కళ్యాణ్, యాదగిరీ , వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

## కొమురవెల్లిలో గౌడ జన హక్కుల పోరాట సమితి సమావేశం



**కొమురవెల్లి, ఆగస్టు 13 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
మండల కేంద్రంలో గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకు దెబ్బ) రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకుల సమావేశం మండల అధ్యక్షుడు మెరుగు కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆగస్టు 18న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి ఉత్సవాలను మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని నాయకులు పిలుపునిచ్చారు. గ్రామాల నుంచి బైక్ ర్యాలీ నిర్వహించి మండల కేంద్రానికి చేరుకోవాలని కోరారు. అర్హులైన గీత కార్మికులందరికీ పింఛన్లు అందించాలని, ఇంకా దరఖాస్తు చేసుకోని వారు వెంటనే గ్రామపంచాయతీ కార్యదర్శి లేదా ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా అధ్యక్షుడు పచ్చిమట్ల స్వామి గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో మోకు దెబ్బ జాతీయ ఉప అధ్యక్షులు ముత్యం నరసింహులు గౌడ్, జిల్లా యూత్ అధ్యక్షులు దొమ్మాట రమేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి ముత్యం విజయ్ కుమార్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు బుడిగే రమేష్ గౌడ్ , మాజీ ఎంపీటీసీ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, మెరుగుల లక్ష్మయ్య యాదగిరి గనిబోయిన కనకయ్య రాములు కనకయ్య కిరణ్ సత్తయ్య అన్ని గ్రామాల గౌడ సంఘాల పెద్దలు సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉప సర్పంచుల రాష్ట్ర అధికార ప్రతినిధి, జిల్లా కార్యదర్శులకు సన్మానం



**కోరుట్ల రూరల్ ఆగస్టు 13 (తెలంగాణ వాణి)**
కోరుట్ల మండల ఉప సర్పంచులు ఉపసర్పంచుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన జోగినిపెల్లి ఉపసర్పంచ్ ఏల్పుల అంబేద్కర్‌ను, మోహన్ రావు పేట ఉప సర్పంచుల జిల్లా కార్యదర్శి జాన వెంకటేష్ నియమితులైన సందర్భంగా మండల ఉపసర్పంచులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచులు సురినేని అరుణ్‌కుమార్, ఏల్పుల అంబేద్కర్, మరాసి గణేష్, జంగా స్వామి, జానా వెంకటేష్, జక్కుల మల్లేశం, సుదావేని మహేష్, బండారి భూమేష్, బసవేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వనదుర్గ భవాని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా నాచారం చంద్రశేఖర్



**మెదక్, ఆగస్టు 13 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
: మెదక్ పట్టణంలోని టీఎన్జీవో భవన్‌లో గురువారం వనదుర్గ భవాని ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా నాచారం చంద్రశేఖర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీలో గౌరవాధ్యక్షుడిగా రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా అబ్రహం, తిగిట సాయిరాం, చింతల సిద్దు, ప్రధాన కార్యదర్శిగా ఎస్. రాము, సహాయ కార్యదర్శులుగా నరేష్ యాదవ్, సైఫదిన్, కోశాధికారిగా మహేష్ ఎన్నికయ్యారు. ముఖ్య సలహాదారులుగా ఆకుల పెంటయ్య, ఆంజనేయులు, జయరాజ్‌తో పాటు పలువురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నాచారం చంద్రశేఖర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో బాధ్యతాయుతంగా పనిచేస్తామని తెలిపారు.

## గ్రామంలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పెంట గోపాల్



**రాజపేట ఆగస్టు: 13(తెలంగాణ వాణి విలేకరి)**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలంలోని బేగంపేట గ్రామంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు బేగంపేట గ్రామంలో మార్నింగ్ వాక్ చేస్తూ పలు కాలనీలలో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పెంట గోపాల్. అదేవిధంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి తప్పకుండా అందేలా చూస్తానని గ్రామ వాసులకు తెలియజేశాడు. కార్యక్రమంలో కర్ణాకర్ జెల్ల కిషోర్ లు తదితరులు పాల్గొన్నారు.

## మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

### పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి





**పటాన్ చెరు, ఆగస్టు 13, (తెలంగాణ వాణి):**
ముత్తంగి డివిజన్, ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని సరిహద్దు కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం ఇస్నాపూర్ మున్సిపల్, ముత్తంగి డివిజన్ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో కలిసి కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముత్తంగి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల నుండి వచ్చే మురుగు నీటిని ఇస్నాపూర్ మున్సిపల్ పరిధి లోని యుజిడిల ద్వారా తరలించాల్సి వస్తోందని తెలిపారు. యుజిడిల పైపు సామర్థ్యం తక్కువ ఉండడం మూలంగా నిరంతరం సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని ఆయా శాఖల అధికారులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. రెండు శాఖల అధికారులు సమన్వయంతో జనాభాకు అనుగుణంగా నూతన అంతర్గత మురుగు నీటి కాలువల పైపులైన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి అతి త్వరలో నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్ రావు, డిఈలు కృష్ణవేణి, నరసింహ రావు, మాజీ జడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, సీనియర్ నాయకులు శ్రీకాంత్, కౌన్సిలర్లు ఆంజనేయులు, వెంకటేష్, మేరాజ్ ఖాన్, నిజాముద్దీన్ బాబా, అబిద్, కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

## బీర్పూర్ తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడి

### రూ.30 వేల లంచం తీసుకుంటూ ఆర్ ఐ రాహుల్ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టివేత

**జగిత్యాల:ఆగస్టు 13 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
బీర్పూర్ తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు దాడి నిర్వహించారు. రూ. 30 వేల లంచం తీసుకుంటూ గిరిధావర్ రాహుల్ ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో ఉచ్చు బిగించారు. లంచం తీసుకుంటున్న సమయంలో రాహుల్‌ను అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఏసీబీ డీఎస్పీ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, లంచం డిమాండ్‌కు కారణమైన అంశాలపై ఏసీబీ అధికారులు సమగ్ర విచారణ చేపట్టారు.



# ప్రభుత్వ పాఠశాలలో వేపచెట్టు కొమ్మ విరిగి పడి విద్యార్థి మృతి

- **ఆటలు ఆడుతున్న విద్యార్థులపై కొమ్మ విరిగిపడి పలువురికి గాయాలు**
- **విద్యార్థి కుటుంబానికి 50 లక్షల పరిహారం ఇవ్వాలి**

**భువనగిరి ఆగస్టు 13(తెలంగాణ వాణి విలేఖరి)**
భువనగిరి జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ చౌరస్తా వద్ద ఉన్న బగాయత్ పాఠశాలలో గురువారం మధ్యాహ్నం, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఆటలు ఆడుతున్న సమయంలో వేప చెట్టు కొమ్మ విరిగి పడి పలువురు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. ఒక్కసారిగా చెట్టు కొమ్మ విరిగిపడటంతో విద్యార్థులు భయకంపితులై పరుగులు పెట్టారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు గాయపడిన విద్యార్థులను హుటాహుటిన భువనగిరి జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం, వైద్యుల సలహా మేరకు నలుగురు విద్యార్థులను బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించారు. భువనగిరి హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన దావుద్ అలీ, అమీనా లో కూతురు "అలీమ" మృతి చెందింది. హర్షిత్, మరో విద్యార్థికి కాళ్ళు విరిగాయని ఎయిమ్స్ వైద్యులు తెలిపారు.

**విషాద సంఘటన జరగడానికి కారణాలు**
భువనగిరి బగాయత్ పాఠశాల ఆవరణ తాగుబోతు లకు అడ్డాగా మారింది. ఒక ప్రాథమిక పాఠశాల, హైస్కూల్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఒకే ఆవరణలో ఉన్నాయి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, పోలీసుల పెట్రోలింగ్ సక్రమంగా జరగకపోవడంతో తాగుబోతులు వికృత చేష్టలకు అడ్డాగా మారింది. గత వారం క్రితం తాగుబోతులు ఒక వేపచెట్టును తగులబెట్టినట్లు సమాచారం. ఫైర్ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పినట్లు స్థానికులు చెబుతున్నారు. వేప చెట్టు కాలిపోవడంతో తొర్ర ఏర్పడి, చెట్టు పటుత్వం తప్పి కూలిపోయినట్టు తెలుస్తోంది.

**విద్యార్థి కుటుంబానికి 50 లక్షల పరిహారం ఇవ్వాలి**
భువనగిరి బగాయత్ పాఠశాల ఆవరణలో ఆటలు ఆడుతున్న మూడవ తరగతి విద్యార్థి అలీమ మృతి చెందడం బాధాకరమని, అలీమ కుటుంబానికి , ప్రభుత్వం 50 లక్షల రూపాయల పరిహారం అందించి ఆదుకోవాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు.







## హుస్నాబాద్‌లో ఘనంగా తీరంగా ర్యాలీ



**హుస్నాబాద్ ఆగస్టు 13 (తెలంగాణ వాణి ఆర్ సి)**
హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో భారతీయ జనతా అసెంబ్లీ కమిటీ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో కలిసి జాతీయ జెండా చేతపట్టుకొని తీరంగా యాత్ర ర్యాలీ మున్సిపల్ ఆఫీస్ నుండి మల్లెచెట్టు చౌరస్తా వరకు దేశభక్తి గీతాలతో ఘనంగా నిర్వహించారు.జాతీయ జెండాను ప్రతి ఇంటిపై ఎగురవేసి దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటాలనే సందేశంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపుమేరకు అసెంబ్లీ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీనిర్వహించారు. ర్యాలీ అనంతరం మల్లెచెట్టు చౌరస్తాలో విద్యార్థిని, విద్యార్థులతో భారీ మానవహారంనిర్వహించారు. ఈ సందర్భంగా దేశభక్తి నినాదాలతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి. అనంతరం సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించి, జనగణమనతో కార్యక్రమాన్ని ముగించారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాల నుస్మరించుకోవడంతో పాటు, యువతలో జాతీయభావాన్నిపెంపొందించడమే హర్ ఘర్ తిరంగా యాత్ర ప్రధాన ఉద్దేశమని రాష్ట్ర, జిల్లా నాయకులు పేర్కొన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశం ముందు పార్టీ తర్వాత అనే భావనతో దేశభక్తిని చాటాలనిపిలుపునిచ్చారు. జాతీయ జెండా మన గౌరవానికి ప్రతీక భారతీయులందరి ఐక్యతకు చిహ్నంతీరంగా ద్వారా ప్రతి ఇంటిలో దేశభక్తి జ్యోతి వెలగాలి అని నాయకులు సందేశమిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, తీరంగా యాత్ర జిల్లా కొకన్వీనర్ లక్కిరెడ్డి తిరుమల, బిజెపి అసెంబ్లీ బిఎల్ ఏ 1 కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, సిద్దిపేట బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మం వేంకటేశం, జిల్లా ఉపాధ్యక్షుడు మాచర్ల కుమారస్వామి, జిల్లా కార్యదర్శి పైడిపల్లి పృద్విరాజ్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నునవాత్ మోహన్ నాయక్, రాష్ట్ర నాయకురాలు తోట స్వరూప, హుస్నాబాద్ పట్టణ బిజెపి మాజీ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు,కోహెడ,బిందెవరపల్లి, సైదాపూర్ బిజెపి మండలాల అధ్యక్షులు జాలిగం రమేష్,శ్రీరామోజు శ్రీనివాస్, దంచానాల శ్రీనివాస్, హుస్నాబాద్ పట్టణ, మండల కోహెడ, అక్కనపేట, చిగురుమామిడి,సైదాపూర్, భీమదేవరపల్లి,ఎల్కతుర్తి మండలాల బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు మండల ఉపాధ్యక్షులు జిల్లాలో వివిధ బాధ్యతల్లో ఉన్న పార్టీ శ్రేణులు జనగామ వేణుగోపాల్ రావు, తోట సమ్మయ్య, కర్ణకంటి నరేష్, మడక రవి, ముద్దార్తి మహేందర్, పొన్నం శ్రీనివాస్, వెంకటేష్, కుమార్,పెర్యాల సాగర్ రావు, గుగ్గిళ్ల శ్రీనివాస్, దానవేని రమేష్, రైనా నాయక్, పార్టీ ప్రజా ప్రతినిధులుహుస్నాబాద్ పట్టణ బిజెపి నాయకులు తగురం లక్ష్మణ్, రాయికంటి చందు, భుశంకర చారి, సాయి, రాజేంద్రప్రసాద్, కయిత అరుణ్ రెడ్డి, రాజు,తిరుపతి,అంబిర్ కవిత, మనెమ్మ, శారదా,చిన్మయి తదితరులు పాల్గొన్నారు.

## గౌరవెల్లిభూనిర్వాసితులకు వెంటనే పరిహారం ఇవ్వాలి

**చాడ వెంకటరెడ్డి మాజీ ఎమ్మెల్యే, సిపిఐ సీనియర్ నేత.**
**హుస్నాబాద్ ఆగస్టు 13 (తెలంగాణ వాణి ఆర్ సి)**
హుస్నాబాద్ కేంద్రంలోని బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా, బద్లావ్ జరూరి హై మార్పు కావాలి అనే నినాదంతో సీపీఐ ఆధ్వర్యంలో ఆగస్టు 6 నుంచి నిర్వహించిన ప్రజా చైతన్య పాదయాత్ర హుస్నాబాద్‌లోముగిసింది. అంబేద్కర్ చౌరస్తా వద్ద జరిగిన ముగింపు సభకు సీపీఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రజల హక్కులు,పేదలబతుకులు, రైతుల సమస్యల కోసం సీపీఐనిరంతరంపోరాడుతుందని చాడ వెంకటరెడ్డి అన్నారు. హుస్నాబాద్ ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమానికి చారిత్రక నేపథ్యం ఉందని, ప్రజా పోరాటాల్లో సీపీఐఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం రైతులు, నిరుద్యోగులు, యువత సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రశ్నించే వారిపై కేసులు, అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. దేశంలో మార్పు కోసం ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలను కొనసాగిస్తామని చెప్పారు. గౌరవెల్లి ప్రాజెక్టు భూనిర్వాసితులకు పెండింగ్ పరిహారాన్ని వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నష్టపరిహారం విషయంలో న్యాయం జరగకపోతే సెప్టెంబర్ చివర్లో సీపీఐ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. గౌరవెల్లి ప్రాజెక్టు కోసం సీపీఐ పోరాడిందని,భూనిర్వాసితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని స్పష్టంచేశారు.ఈకార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళవేణి శంకర్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, హన్మకొండ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి, సిద్దిపేట జిల్లా సహాయ కార్యదర్శి గడిపే మల్లేష్, ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నర్సింహా, హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ జాగీర్ సత్యనారాయణ,సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, కనుకుంట్ల శంకర్,ఫోనుగంటి కేదారి, బోయిని అశోక్, గూడెం లక్ష్మి, నేదునూరి జ్యోతి, నాయకులు గూడ పద్మ కిష్టపురం లక్ష్మణ్, బేక్కంటి సంపత్,అందేఅశోక్,జనగాం రాజ్ కుమార్, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## ఆటలలో గెలుపు ఓటమిలు సహజం

**హుస్నాబాద్ ఆగస్టు 13 (తెలంగాణ వాణి ఆర్ సి)**
హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక శ్రీ అపోలో వొకేషనల్ జూనియర్ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థిని, విద్యార్తులకు ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది. ఇందులో బాగంగా క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ఈ పోటిలో గద్ద మనీష్ జట్టు మాలోత్ సతీష్ జట్టుపై 7 పరుగుల తేడాతో గెలుపొందారు.గెలిచిన జట్టు సభ్యులని కళాశాల ప్రిన్సిపాల్ గణేష్ వేముల విద్యార్థులుఅభినందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గణేష్ వేముల మాట్లాడుతు ఆటలలో గెలుపు ఓటములు సహజమని నిరాశ చెందకుండావిజయం కోసం ప్రయత్నం చేయాలని చెప్పారు అలాగే ప్రతి సంవత్సరం విద్యార్థులకు చదువుతో పాటు మానసిక మరియు శారీరక ఆరోగ్యం కోసం కబడ్డీ, ఖోఖో,లాంగ్ జంప్, స్కిప్పింగ్,క్రికెట్, క్యారం, చెస్,మ్యూజికల్ చైర్ ఆటలను నిర్వహిస్తామని తేలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం సంధ్య, ప్రశాంత్,అనూష, నవ్య, స్వప్న అద్యపకేతర బృందం శరత్,అరుణ విద్యార్థులు పాల్గొన్నారు



## ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకుంటున్న సర్పంచ్ రాంజీ నాయక్

**రాజపేట ఆగస్టు: 13(తెలంగాణ వాణి విలేకరి)**
మండల కేంద్రంలోని పుట్టగూడెం గ్రామంలో మార్నింగ్ వాక్ లో భాగంగా సర్పంచ్ రాంజీ నాయక్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటి ఇంటి కి తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటు ప్రభుత్వ పథకాలకు ఎంతమంది అర్హులు ఉన్నారని, వారిలో ఎంత మందికి ప్రభుత్వ పథకాలు వచ్చినవని రావలిసిన వారు ఎంత మంది ఉన్నారో నని అడిగి తెలుసుకుని ఒక లిస్టు తయారు చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ విఠల్ నాయక్,పీఏసీఎస్ డైరెక్టర్ మాన్య నాయక్ వార్డు సభ్యుడు భీమా నాయక్ చందు నాయక్ రమేష్ నాయక్ పంచాయితీ కార్యదర్శి పవన్ కుమార్ కారోబార్ వసంత లు పాల్గొన్నారు.





## కోరుట్ల ఎస్సైని సన్మానించిన ఉపసర్పంచులు

**కోరుట్ల రూరల్, ఆగస్టు 13 (తెలంగాణ వాణి):**
నూతనంగా కోరుట్ల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన జి. శ్యామ్‌రాజ్‌ను మండల ఉపసర్పంచులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఉపసర్పంచుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన జోగినిపెల్లి ఉపసర్పంచ్ ఏల్పుల అంబేద్కర్‌ను కూడా మండల ఉపసర్పంచులు సన్మానించారు. కార్యక్రమంలో ఉపసర్పంచులు సురినేని అరుణ్‌కుమార్, మరాసి గణేష్, జంగా స్వామి, జానా వెంకటేష్, జక్కుల మల్లేశం, సుదావేని మహేష్, బండారి భూమేష్, బసవేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రకుంట తండాలో వైద్య శిబిరం ఏర్పాటు



**నాగిరెడ్డిపేట మండలం ఆగస్టు 13:( తెలంగాణ వాణి ప్రతినిధి )**
నాగిరెడ్డిపేట మండలంలోని ఎర్రకుంట తండాలో గురువారం రోజున ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా పీహెచ్సీ సిబ్బంది పంచాయతీ సిబ్బంది కలిసి జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు వైద్యాధికారి డాక్టర్ సృజన్ కుమార్ తెలిపారు. ఈ శిబిరంలో భాగంగా గ్రామంలోని ప్రజలకు మలేరియా, డేంగి ఇతర వ్యాధులకు వ్యాపించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పట్ల అవగాహన కల్పించారు . గ్రామంలోని ప్రజలకు వైద్య చికిత్సలు నిర్వహించి, మాత్రలను పంపిణీ చేశారు . ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పోసానిపేట శివారులో అక్రమ వెంచర్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు



**సంగారెడ్డిఆగస్టు13(తెలంగాణ వాణి):**
పోసానిపేట శివారులోని సర్వే నంబర్ 255లో నిబంధనలకు విరుద్ధంగా వెంచర్ ఏర్పాటు చేసి, ఎలాంటి అనుమతులు లేకుండా ప్లాట్లను విక్రయిస్తున్నారంటూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం.. సదరు భూమిలో సరైన లేఅవుట్ అనుమతులు లేకుండానే ప్లాట్లు ఏర్పాటు చేసి విక్రయాలు జరిపినట్లు ఆరోపించారు. వెంచర్‌లో రోడ్లు, పార్కులు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయలేదని, విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు కూడా లేవని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు.అదేవిధంగా 2 ఎకరాల 26 గుంటలుగా దరఖాస్తులో పేర్కొనగా, ఆన్‌లైన్ రికార్డుల్లో మాత్రం 2.2150గా నమోదై ఉందని, ఈ వ్యత్యాసంపై కూడా అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టాలని కోరారు.అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలను పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకోవడంతో పాటు, అక్రమంగా వెలసిన వెంచర్‌పై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్, డిఆర్ఓ, డిపిఓ తో పాటు స్థానిక ఎమ్మార్వోకు ఫిర్యాదు చేసి, అక్రమ వెంచర్ మరియు అనుమతులు లేని నిర్మాణాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు అందోల్ జోగిపేట్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.



## ,పోసానిపేట శివారులో అక్రమ వెంచర్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

**సంగారెడ్డిఆగస్టు13(తెలంగాణ వాణి):**
పోసానిపేట శివారులోని సర్వే నంబర్ 255లో నిబంధనలకు విరుద్ధంగా వెంచర్ ఏర్పాటు చేసి, ఎలాంటి అనుమతులు లేకుండా ప్లాట్లను విక్రయిస్తున్నారంటూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం.. సదరు భూమిలో సరైన లేఅవుట్ అనుమతులు లేకుండానే ప్లాట్లు ఏర్పాటు చేసి విక్రయాలు జరిపినట్లు ఆరోపించారు. వెంచర్‌లో రోడ్లు, పార్కులు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయలేదని, విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు కూడా లేవని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు.అదేవిధంగా 2 ఎకరాల 26 గుంటలుగా దరఖాస్తులో పేర్కొనగా, ఆన్‌లైన్ రికార్డుల్లో మాత్రం 2.2150గా నమోదై ఉందని, ఈ వ్యత్యాసంపై కూడా అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టాలని కోరారు.అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలను పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకోవడంతో పాటు, అక్రమంగా వెలసిన వెంచర్‌పై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్, డిఆర్ఓ, డిపిఓ తో పాటు స్థానిక ఎమ్మార్వోకు ఫిర్యాదు చేసి, అక్రమ వెంచర్ మరియు అనుమతులు లేని నిర్మాణాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు అందోల్ జోగిపేట్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## తెల్లాపూర్‌లో రూ.48 కోట్లతో ఆధునిక ప్రభుత్వ పాఠశాల





**ఆగస్టు 17న భూమిపూజ: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

పటాన్‌చెరు, ఆగస్టు 13 (తెలంగాణ వాణి): పేద, మధ్యతరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను ఉచితంగా అందించాలనే లక్ష్యంతో తెల్లాపూర్‌లో రూ.48 కోట్ల అంచనా వ్యయంతో అత్యాధునిక ప్రభుత్వ పాఠశాలను నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆగస్టు 17న పాఠశాల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గురువారం అధికారులతో కలిసి సర్వే నంబర్ 323లోని పాఠశాల నిర్మాణ స్థలాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఎకరా విస్తీర్ణంలో నిర్మించనున్న పాఠశాలలో ప్రీ–ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే ప్రాంగణంలో విద్యాబోధన అందించనున్నట్లు తెలిపారు. డిజిటల్ తరగతి గదులు, సైన్స్, కంప్యూటర్ ల్యాబ్‌లు, లైబ్రరీ, విశాలమైన ఆటస్థలాలు తదితర ఆధునిక సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పాఠశాల నిర్మాణం చేపడుతున్నామని, పరిసర ప్రాంతాల వందలాది మంది విద్యార్థులకు ఇది ప్రయోజనం చేకూరుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, సీనియర్ నాయకులు సోమిరెడ్డి, దేవేందర్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డ ఆంజనేయులు ఐఏఎస్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు, అన్నదానం



**జమ్మికుంట, ఆగస్టు 13, (తెలంగాణ వాణి ప్రతినిధి):**
దొడ్డ ఆంజనేయులు ఐఏఎస్ జన్మదినాన్ని పురస్కరించుకుని జమ్మికుంట శివాలయం (బొమ్మలగుడి)లో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జమ్మికుంట ప్రజలు, భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.దొడ్డ ఆంజనేయులు ఐఏఎస్ అక్క, బావ ఇల్లందుల శ్యామల--రమేష్ దంపతుల ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు, ప్రజలకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు, ప్రజలు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. దొడ్డ ఆంజనేయులు ఐఏఎస్ జన్మదినాన్ని పురస్కరించుకుని సామాజిక సేవా కార్యక్రమంగా అన్నదానం నిర్వహించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# హుస్నాబాద్‌లో ఘనంగా తీరంగా ర్యాలీ

**హుస్నాబాద్ ఆగస్టు 13 (తెలంగాణ వాణి ఆర్ సి)**
హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో భారతీయ జనతా అసెంబ్లీ కమిటీ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో కలిసి జాతీయ జెండా చేతపట్టుకొని తీరంగా యాత్ర ర్యాలీ మున్సిపల్ ఆఫీస్ నుండి మల్లెచెట్టు చౌరస్తా వరకు దేశభక్తి గీతాలతో ఘనంగా నిర్వహించారు.జాతీయ జెండాను ప్రతి ఇంటిపై ఎగురవేసి దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటాలనే సందేశంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపుమేరకు అసెంబ్లీ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీనిర్వహించారు.ర్యాలీ అనంతరం మల్లెచెట్టు చౌరస్తాలో విద్యార్థిని, విద్యార్థులతో భారీ మానవహారంనిర్వహించారు. ఈ సందర్భంగా దేశభక్తి నినాదాలతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి. అనంతరం సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించి, జనగణమనతో కార్యక్రమాన్నిముగించారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాల నుస్మరించు కోవడంతో పాటు, యువతలో జాతీయభావాన్ని ెంపొందించడమే హర్ ఘర్ తిరంగా యాత్ర ప్రధాన ఉద్దేశమని రాష్ట్ర, జిల్లా నాయకులు పేర్కొన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా



ఎగురవేసి దేశం ముందు పార్టీ తర్వాత అనే భావనతో దేశభక్తిని చాటాలనిపిలుపునిచ్చారు. జాతీయ జెండా మన గౌరవానికి ప్రతీక భారతీయులందరి ఐక్యతకు చిహ్నంతీరంగా ద్వారా ప్రతి ఇంటిలో దేశభక్తి జ్యోతి వెలగాలి అని నాయకులు సందేశమిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, తీరంగా యాత్ర జిల్లా కొకన్వీనర్ లక్కిరెడ్డి తిరుమల, బిజెపి అసెంబ్లీ బిఎల్ ఏ 1 కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, సిద్దిపేట బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మం వేంకటేశం, జిల్లా ఉపాధ్యక్షుడు మాచర్ల కుమారస్వామి, జిల్లా కార్యదర్శి పైడిపల్లి పృద్వీరాజ్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నునవాత్ మోహన్ నాయక్, రాష్ట్ర నాయకురాలు తోట స్వరూప, హుస్నాబాద్ పట్టణ బిజెపి మాజీ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు,కోహెడ,బిందెవరపల్లి, సైదాపూర్ బిజెపి మండలాల అధ్యక్షులు జాలిగం రమేష్,శ్రీరామోజు శ్రీనివాస్, దంచానాల శ్రీనివాస్, హుస్నాబాద్ పట్టణ, మండల కోహెడ, అక్కనపేట, చిగురుమామిడి,సైదాపూర్, భీమదేవరపల్లి,ఎల్కతుర్తి మండలాల బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు మండల ఉపాధ్యక్షులు జిల్లాలో వివిధ బాధ్యతల్లో ఉన్న పార్టీ శ్రేణులు జనగామ వేణుగోపాల్ రావు, తోట సమ్మయ్య, కర్ణకంటి నరేష్, మడక రవి, ముద్దార్తి మహేందర్, పొన్నం శ్రీనివాస్, వెంకటేష్, కుమార్,పెర్యాల సాగర్ రావు, గుగ్గిళ్ల శ్రీనివాస్, దానవేని రమేష్, రైనా నాయక్, పార్టీ ప్రజా ప్రతినిధులుహుస్నాబాద్ పట్టణ బిజెపి నాయకులు తగురం లక్ష్మణ్, రాయికంటి చందు, భుశంకర చారి, సాయి, రాజేంద్రప్రసాద్, కయిత అరుణ్ రెడ్డి, రాజు,తిరుపతి,అంబిర్ కవిత, మనెమ్మ, శారదా,చిన్మయి తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

**జమ్మికుంట, ఆగస్టు 13,(తెలంగాణ వాణి ప్రతినిధి):**
మన దేశం -- మన జెండా -- మన గర్వం అనే నినాదంతో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ పాల్గొన్నారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం నుంచి భారీ జాతీయ జెండాతో నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. జాతీయ జెండా మన దేశ గౌరవానికి, ఐక్యతకు ప్రతీక అని అన్నారు. తిరంగ ప్రతి భారతీయుడిలో దేశభక్తిని, ఐక్యతను, స్ఫూర్తిని నింపుతుందని పేర్కొన్నారు.ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలని, ప్రతి గుండెలో భారతమాతపై ప్రేమ వెల్లివిరియాలని ఆకాంక్షించారు. "ఇంటింటా తిరంగ -- గుండెగుండెలో దేశభక్తి. దేశం కోసం, దేశ ప్రజల కోసం మనమంతా ఒక్కటే" అని పిలుపునిచ్చారు. చివరగా జైహింద్, వందే మాతరం అంటూ దేశభక్తి సందేశాన్ని చాటిచెప్పారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ



జావేద్, గౌరవ కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు, పత్రికా ప్రతినిధులు, విద్యార్థినీ విద్యార్థులు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నా



## గీతంలో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ

**నూతన విద్యార్థులను స్వాగతించిన స్కూల్ ఆఫ్ బిజినెస్, సైన్స్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్, హ్యుమానిటీస్**

**పటాన్ చెరు, ఆగస్టు 13, (తెలంగాణ వాణి):**
గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదు లోని స్కూల్ ఆఫ్ బిజినెస్, సైన్స్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్, హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఆధ్వర్యంలో 2026–27 బ్యాచ్ కు ఘనంగా ఫ్రెషర్స్ పార్టీని నిర్వహించారు. నూతన విద్యార్థులను ఘనంగా స్వాగతించారు. సంగీతం, నృత్యం, స్కిట్లు, ర్యాంప్ వాక్ లు, విద్యార్థుల ఉత్సాహభరితమైన ప్రదర్శనలతో గీతం ప్రాంగణమంతా కళకళలాడింది. ఫుడ్ స్టాల్స్, ఆటలు, ఫోటోబూత్ లు పండుగ వాతావరణాన్ని మరింత పెంచాయి. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఫ్రెషర్స్ కు తమ ప్రతిభను ప్రదర్శించడానికి, తోటి విద్యార్థులు, సీనియర్లతో మమేకమవ్వడానికి ఒక అవకాశాన్ని కల్పించాయి. విద్యార్థులు నేర్చుకోవడానికి, ఒకరితో ఒకరు మమేకమవ్వడాని కి, తమను తాము వ్యక్తీకరించుకోవడానికి, చిరస్మరణీయమైన జ్ఞాపకాల ను నిర్మించుకోవడానికి ప్రోత్సహించే ఉత్సాహ భరిత మైన ప్రాంగణ వాతావరణాన్ని సృష్టించాల నే గీతం నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబించింది. తమ విశ్వవిద్యాలయ ప్రయాణానికి ఒక చిరస్మరణీయమైన ఆరంభాన్ని అందిం చినందుకు ఫ్రెషర్స్ తమ సీనియర్లకు కృతజ్ఞతలు తెలియ జేయడంతో, ఈ వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

## గోవిందపూర్‌లో ఓవర్‌లోడ్ ట్రాన్స్‌ఫార్మర్ సమస్య

**కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు వినతి**

**జమ్మికుంట, ఆగస్టు 13,(తెలంగాణ వాణి ప్రతినిధి):**
వెంకటేశ్వర్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గోవిందపూర్‌లో వాగును ఆనుకుని ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఓవర్‌లోడ్ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ ట్రాన్స్‌ఫార్మర్‌పై పరిసర ప్రాంతాల్లోని రైతుల వ్యవసాయ బావులకు సంబంధించిన మోటార్లు ఆధారపడి ఉండటంతో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడి రైతులు ఇబ్బందులు పడే అవకాశం ఉంది.ఈ సమస్యను గుర్తించిన వెంకటేశ్వర్లపల్లి గ్రామపంచాయతీ 3వ వార్డు మెంబర్ బండారి ప్రశాంత్ జమ్మికుంట విద్యుత్ అధికారులను కలిసి వినతిపత్రం సమర్పించారు. వ్యవసాయ అవసరాలకు సరిపడే సామర్థ్యం కలిగిన కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన అధికారులను కోరారు.రైతుల వ్యవసాయ అవసరాలకు నిరంతర విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రస్తుత ట్రాన్స్‌ఫార్మర్‌పై ఉన్న అధిక భారాన్ని తగ్గించాలని ఆయన విజ్ఞప్తి



చేశారు.వినతిపై స్పందించిన విద్యుత్ అధికారులు సమస్యను పరిశీలించి అతి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.రైతుల సమస్యల పరిష్కారమే లక్ష్యం -- ప్రజా సేవే బాధ్యత అని బండారి ప్రశాంత్ తెలిపరు,

## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ.



**హుస్నాబాద్ ఆగస్టు 13 (తెలంగాణ వాణి ఆర్ సి)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ బోర్డ్ వారు పంపిణీ చేసిన ఉచిత నోట్ బుక్స్ ను ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.లలిత విద్యార్థినిలకు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ వి.లలిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్య, ఉచితపాఠ్యపుస్తకాలతో పాటు ఉచిత నోట్ బుక్స్ ను పంపిణీ చేయడంచాలాసంతోషకరమనితెలుపుతూవిద్యార్థినిలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పరీక్షలలోమంచి ఫలితాలను సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందము, అధ్యాపకేతర బృందము, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధికి యువత పాటుపడాలి..



**రాయికల్: ఆగస్టు 13(తెలంగాణ వాణి):**
భారతీయ జనతా పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిన్న ధర్మపురి ఆధ్వర్యంలో గురువారం రోజున స్థానిక అంగడి బజార్లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రారంభించి తదనంతరము పట్టణ ప్రజలకు జాతీయ జెండాలను వితరణ చేసి ప్రజల్లో జాతీయ భావం పెంపొందించేలా ప్రతి పౌరుడు ఈ దేశం కోసం కృషి చేయాలని తెలపడం జరిగింది.ఈ దేశం అభివృద్ధి చెందుతుంటే విదేశీ శక్తులు ఈ దేశ యువతపై విషం చిమ్ముతూ ఈ దేశంలో ఐక్యతను దెబ్బతీయడానికి నానారకాలుగా ప్రయత్నిస్తున్నారు, వారి కుటిల ప్రయత్నాలను భారత యువత అడ్డుకొని ఈ దేశ అభివృద్ధి కొరకు పాటుపడాలని కోరడం జరిగింది.ఎందరో మహానుభావులు వారి యొక్క ప్రాణత్యాగాలతో నిర్మితమైన భారతావని సుసంపన్నంగా అభివృద్ధి ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిపేలా దేశ ప్రజలందరూ పాటుపడాలని నేడు విదేశాలలో భారత పతాకం రెపరెపలాడుతూ భారతీయ యువకులకు గౌరవం దక్కుతుంది అంటే అది మోడీ చేసిన ఘనతే ఈ హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ప్రతి వ్యక్తి ఘనంగా జరుపుకొని వారి ఇళ్లపై త్రివర్ణ జెండాని ఎగరవేసి జాతీయతను చాటుకోవాలని కోరడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు మచ్చ నారాయణ, కౌన్సిలర్లు పుర్రె శ్రీధర్,వేముల మౌనిక, రాము,తోపారపు ప్రశాంతి,సురేష్, కునారపు మానస,పట్టణ ప్రధాన కార్యదర్శి కునారపు భూమేష్, ఉపాధ్యక్షులు అల్లే నరసయ్య,కడార్ల శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి సురతాని భాగ్యలక్ష్మి,మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు వాసం రమ,నాయకులు సామల సతీష్,సింగని సతీష్,చంద రమేష్,రాజీవ్ నేత,కైరం సుదర్శన్, షెట్కర్ విటల్,అందె శంకర్,సుమన్ పల్లికొండ నరేష్,శేఖర్,గోపి,రాము, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాలు పంపిణీ



**పెద్ద శంకరం పేట, ఆగస్టు 13, (తెలంగాణ వాణి):**
స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు గురువారం నాడు ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో ప్రిన్సిపాల్ శోభారాణి, అధ్యాపకులు అనంత్ రాజ్, మల్లేశం, ప్రభాకర్, రాజు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ నూతన పెన్షన్లు

- **మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**ఆగస్టు 31లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి**

**జగిత్యాల, ఆగస్టు 13 (తెలంగాణ వాణి ప్రతినిధి**
): అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ నూతన పెన్షన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. నూతన రేషన్ కార్డులు, పెన్షన్లపై జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌తో కలిసి గురువారం కలెక్టరేట్‌లో విలేకరుల సమావేశం నిర్వహించ ారు మంత్రి మాట్లాడుతూ వితంతువులు, ఒంటరి మహిళలు, ఫైలేరియా, డయాలసిస్, దివ్యాంగులు, చేనేత, గీత కార్మికులు, తలసేమియా బాధితులు తదితర అర్హులకు నూతన పెన్షన్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన వారు ఆగస్టు 31లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, మున్సిపాలిటీల్లో బిల్ కలెక్టర్ల ద్వారా దరఖాస్తుల స్వీకరణ, ఆన్‌లైన్ నమోదు జరుగుతుందని తెలిపారు. గీత, చేనేత కార్మికులకు 50 ఏళ్ల నుంచే పెన్షన్ అందించే అవకాశం కల్పిస్తున్నామని, దివ్యాంగులకు 51 శాతం వైకల్యం నిబంధన వర్తిస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం జిల్లాలో 2,18,002 మంది లబ్ధిదారులకు నెలకు సుమారు రూ.47 కోట్ల పెన్షన్లు అందుతున్నాయని వివరించారు. ప్రజలకు ఇచ్చిన




హామీలను ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ల పెండింగ్ బిల్లుల చెల్లింపుతో పాటు రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నామని మంత్రి వెల్లడించారు.

## ఆగి ఉన్న టూరిస్ట్ బస్సును ఢీకొన్న లారీ.

నిజామాబాద్ : తీర్థయాత్రకు బయలుదేరిన భక్తులకు ఆర్మూర్ మండల పరిధిలోని గోవింద్‌పేట్ బ్రిడ్జి సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. జాతీయ రహదారిపై టైర్ పంచర్ కావడంతో ఆగి ఉన్న టూరిస్ట్ బస్సును వెనుక నుంచి వేగంగా వచ్చిన ఓ కంటెయినర్ లారీ ఢీకొనడంతో ఇద్దరు మహిళలు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా కిన్వట్ ప్రాంతానికి చెందిన భక్తులు హైదరాబాద్‌లోని ముచ్చింతల్ చిన్నజీయర్ స్వామి దర్శనం కోసం రెండు టూరిస్ట్ బస్సుల్లో తీర్థయాత్రకు బయలుదేరారు. ఆర్మూర్ మండలంలోని గోవింద్‌పేట్ బ్రిడ్జి సమీపానికి చేరుకున్న సమయంలో ముందుగా వెళ్తున్న టూరిస్ట్ బస్సుకు టైర్ పంచర్ కావడంతో బస్సులను జాతీయ రహదారిపై నిలిపివేశారు.

# ఇక సినిమాల్లో అవకాశాలు రావనుకున్నా

## నటి సమంత

నటి సమంత 'మా ఇంటి బంగారం'తో విజయాన్ని సొంతం చేసుకున్నారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. యాక్షన్ సినిమాల్లో నటించడం అంత సులభమైన విషయం కాదన్నారు. సొంతంగా సినిమాలు నిర్మించడంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నిర్మాణ రంగం తనకిచ్చిన సృజనాత్మక స్వేచ్ఛ.. నటన ఇవ్వలేదని తెలిపారు. మయోసైటిస్ వచ్చిందని తెలిసినప్పుడు ఓ ఆలోచన నన్ను కలవరపెట్టింది. ఇక సినిమాలోకి తీసుకోవడానికి నిర్మాతలు ఆలోచిస్తారేమోనని భయపడ్డాను. కానీ, ఇప్పుడు నేనే నిర్మాణ సంస్థను ఏర్పాటు చేసి సినిమాలు నిర్మిస్తున్నాను. వరుస ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నాను. చిత్ర పరిశ్రమలో కొనసాగుతూనే కెమెరా ముందు కాకుండా వెనక కూడా నాకు నచ్చిన పనులు చేస్తున్నాను' అని అన్నారు. యాక్షన్ పాత్రల గురించి సమంత మాట్లాడుతూ, 'ది ఫ్యామిలీ మ్యాన్, సిటాడెల్: హనీ బన్నీ సిరీస్‌లలో నేను చేసిన యాక్షన్ సీన్లకు మంచి స్పందన రావడం ఆశ్చర్యాన్ని కలిగించింది. అమ్మాయిలు యాక్షన్ సన్నివేశాలు చేస్తే ప్రేక్షకులు అంత సులభంగా అంగీకరించరు. ఆ ధోరణిని తీసివేయాలనుకుంటున్నా. హీరోయిన్స్ కూడా అన్ని చేయగలరని నిరూపించాలని అనుకుంటున్నా. సినిమాలో దెబ్బలు తింటూ, ఫైట్స్ చేయడం నాకెంతో ఉత్సాహాన్నిస్తుందని పేర్కొన్నారు.



# మలయాళంలోనూ ఎంట్రీ ఇచ్చిన రుక్మిణీ వసంత్

కన్నడ సినీ పరిశ్రమ నుంచి వచ్చి, సౌత్ ఇండియా మొత్తాన్ని తన నటనతో, క్యూట్ లుక్స్‌తో ఆకట్టుకుంటోంది రుక్మిణీ వసంత్. ఇప్పటికే కన్నడ, తమిళం, హిందీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్న ఈ భామ ఇప్పుడు మలయాళ చిత్రసీమలోకి అడుగుపెడుతోంది. మలయాళ స్టార్ హీరో నివిన్ పౌలీ సరసన కథానాయికగా రుక్మిణి ఎంపికైంది. 'జయ జయ జయ జయ హే' వంటి సెన్సేషనల్ హిట్‌ను అందించిన దర్శకుడు నషిద్ ఫామి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఒక్క మలయాళం మాత్రమే కాదు ప్రస్తుతం సౌత్ లోని బడా ప్రాజెక్టులన్నీ రుక్మిణీ వసంత్ డైరీలోనే ఉన్నాయి. రాకింగ్ స్టార్ యశ్ హీరోగా తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్టాత్మక పాన్-ఇండియా చిత్రం 'టాక్సిక్' లో రుక్మిణి కీలక పాత్ర పోషిస్తోంది. దీనికి తోడు టాలీవుడ్‌లో యంగ్ టైగర్ ఎన్టీఆర్, సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో వస్తున్న 'డ్రాగన్' మూవీలోనూ రుక్మిణి కథానాయికగా నటిస్తోంది. ఈ బ్యాక్-టు-బ్యాక్ పాన్ ఇండియా ప్రాజెక్టులతో రుక్మిణీ వసంత్ రేంజ్ ఒక్కసారిగా మారిపోయింది. ఇదిలా ఉంటే ఇప్పుడు టాలీవుడ్ వర్గాల్లో మరో మైండ్ బ్లోయింగ్ న్యూస్ హల్‌చల్ చేస్తోంది. రామ్ చరణ్, డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్‌లో వస్తోన్న మోస్ట్ క్రేజీ ప్రాజెక్ట్ లో కథానాయికగా రుక్మిణీ వసంత్ పేరును పరిశీలిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఒకవేళ ఇది గనుక అధికారికంగా ఖరారైతే రామ్ చరణ్ ? రుక్మిణీల ఫస్ట్ కాంబినేషన్‌గా ఇది సరికొత్త రికార్డులను క్రియేట్ చేయడం ఖాయం. భాషతో సంబంధం లేకుండా లక్కీ చార్మ్‌గా మారిన రుక్మిణీ వసంత్ రాబోయే రోజుల్లో సౌత్ లేడీ సూపర్ స్టార్‌గా నిలిచినా ఆశ్చర్యం లేదంటున్నారు సినీ విశ్లేషకులు.



# అసభ్యకరమైన పోస్టులు తొలగించండి

## జాన్వీ కపూర్ పిటిషన్‌పై కోర్టు ఆదేశం



ప్రముఖ బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ తన వ్యక్తిత్వ హక్కుల పరిరక్షణ కోసం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన పేరు, ఫొటోలు, వీడియోలను అడ్డుపెట్టుకుని సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు, ఎఐ ద్వారా సృష్టించిన డీప్‌ఫేక్ వీడియోలను ప్రచారం చేస్తున్నారని ఆమె తరపు న్యాయవాది కోర్టులో వాదించారు. అయితే ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనూప్ జైరామ్ భంభాని కీలక ఆదేశాలు జారీ చేశారు. అసభ్యకరంగా ఉన్న కంటెంట్‌ను, అలాగే ఎవరైనా ఆమె పేరును వాణిజ్యపరంగా దుర్వినియోగం చేస్తుంటే ఆ పోస్టులను తక్షణమే తొలగించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. పర్సనాలిటీ రైట్స్ అనే భావనకు ఒక సరైన హద్దు ఉండాలని, సెలబ్రిటీల హక్కులను రక్షించడంతోపాటు భావప్రకటన స్వేచ్ఛను కూడా సమతుల్యం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా అన్ని ఫ్యాన్ పేజీలపై ఒకేసారి నిషేధం విధించలేమని కోర్టు పేర్కొంది. కేవలం వాణిజ్య ప్రయోజనాల కోసం లేదా డబ్బు సంపాదనే లక్ష్యంగా ఎవరైనా ఆమె పేరును వాడుకుంటేనే కచ్చితంగా చర్యలు తీసుకోవచ్చునని, అయితే అన్ని ఫ్యాన్ పేజీలను నేరపూరితమైనవిగా పరిగణించలేమని తెలిపారు. కొందరు వ్యంగ్యంగా లేదా విమర్శనాత్మక ధోరణిలో కూడా పోస్టులు చేసే అవకాశం ఉందని న్యాయమూర్తి గుర్తుచేశారు. ఈ కేసులో మెటా తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. పిటిషనర్ తరపున ఇప్పటికే 4,000కు పైగా యూఆర్‌ఎల్‌లను సమర్పించారని, అయితే ఆ కంటెంట్ అంతా ఒకేలా అభ్యంతరకరంగా లేదని కోర్టు దృష్టికి తెచ్చారు. దీంతో, ఆరోపణలు ఎదుర్కొంటున్న కంటెంట్‌ను స్పష్టమైన వర్గాలుగా విభజించి తదుపరి విచారణకు కోర్టు ముందుంచాలని పిటిషనర్ తరపు న్యాయవాదిని న్యాయమూర్తి ఆదేశించారు. గతంలో కూడా పలువురు ప్రముఖ నటీనటులు, క్రీడాకారులు, రాజకీయ నాయకులు తమ వ్యక్తిత్వ హక్కుల రక్షణ కోసం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే.



# గతంలో జరిగిన తప్పులకు క్షమించండి

## డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్‌లో జానీమాస్టర్

తెలుగు ఫిల్మ్ అండ్ టీవీ డ్యాన్సర్స్, డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార వేడుకలో ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ చేసిన వ్యాఖ్యలు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. గతంలో ఫిల్మ్ ఛాంబర్, ఫెడరేషన్‌తో తలెత్తిన విభేదాలు మరియు వివాదాల పట్ల జానీ మాస్టర్ బహిరంగంగా క్షమాపణలు కోరారు. గత కాలపు పొరపాట్లను పక్కనపెట్టి మళ్లీ ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించుకున్నామని, కొంతకాలం అసోసియేషన్‌కు దూరంగా ఉన్నప్పటికీ మళ్లీ అందరితో కలిసి పనిచేసేందుకు వచ్చానని ఆయన స్పష్టం చేశారు. ఇకపై అందరం ఒకే కుటుంబంలా కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నిర్మాతలు ఇచ్చే పారితోషికాలు డ్యాన్సర్లకు పూర్తిగా అందడం లేదనే తీవ్ర ఆవేదనతోనే గతంలో తాను మాట్లాడాల్సి వచ్చిందని ఆయన వెల్లడించారు. ఇదే అంశంపై మెగాస్టార్ చిరంజీవిని కలిసినప్పుడు, ఆయన ఎంతో సానుకూలంగా స్పందించి సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని సలహా ఇచ్చినట్లు తెలిపారు. ఆ సమయంలో తన మాటల ద్వారా ఎవరికైనా మనస్తాపం కలిగి ఉంటే, లేదా తెలిసీ తెలియక ఏవైనా పొరపాట్లు జరిగి ఉంటే పెద్ద మనసుతో క్షమించాలని ఇండస్ట్రీ పెద్దలను జానీ మాస్టర్ కోరారు. తండ్రి కోప్పడినా చివరికి పిల్లలను దగ్గరకు తీసుకున్నట్లే, సినీ పరిశ్రమ పెద్దలు మరియు నిర్మాతల మండలి డ్యాన్సర్ల అసోసియేషన్‌ను కలుపుకొని ఆదరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com